జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

రంగారెడ్డి ఆదివారం 17 ఆగస్టు 2025 సంపుటి : 15 సంచిక : 264 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# టీడీపీ ఆన్ రికార్డ్



- వైసీపీ వాళ్లు చెప్పారు... టీడీపీ వాళ్లు చేసి చూపించారు
- వై నాట్ కుప్పం అంటూ చేసిన అతి చర్యలవల్లే ఇప్పుడు జగన్ పార్టీకి ఈ పరిస్థితి వచ్చిందని తెలుగుదేశం అంటోంది.
- వై నాట్ 175 అంటూ అప్పట్లో జగన్ కుప్పం ను కూడా కలుపుకునే అన్నారు
- దానికి ప్రతిగా చంద్రబాబు వైనాట్ పులివెందుల అంటూ సవాల్ చేశారు
- అధికారంతో అక్రమాలు చేసిందా.. ప్రత్యర్థులను భయపెట్టిందా.. లేక జగన్‌పైనే వ్యతిరేకత వచ్చిందా..

**విజయవాడ,**

పులివెందులలో జెడ్పీ ఎన్నికల్లో ఘోర పరాభవానికి కుప్పంలో లింక్ ఉందా..అప్పటి అత్యుత్సాహమే ఇప్పటి ఓటమికి కారణమైందా అన్నవిశ్లేషణలు వస్తున్నాయి. 2021 స్థానిక ఎన్నికల్లో కుప్పంను కొల్లగొట్టి.. వై నాట్ కుప్పం అంటూ చేసిన అతి చర్యలవల్లే ఇప్పుడు జగన్ పార్టీకి ఈ పరిస్థితి వచ్చిందని తెలుగుదేశం అంటోంది. వై నాట్ 175 అంటూ అప్పట్లో జగన్ కుప్పం ను కూడా కలుపుకునే అన్నారు. దానికి ప్రతిగా చంద్రబాబు వైనాట్ పులివెందుల అంటూ సవాల్ చేశారు.అప్పట్లో జగన్ అయినా.. చంద్రబాబు అయినా కూడా ముఖాముఖీగా వాళ్ల నియోజకవర్గాలను కూడా ఓడిస్తామని సవాల్ చేశారు. అది జరగలేదు కానీ.. ఏడాది తర్వాత పులివెందులలో వైసీపీని టీడీపీ చావు దెబ్బ కొట్టింది. వైఎస్ కుటుంబానికి ఓటమంటే తెలియని పులివెందులలో అదీ ఆ మండలంలో వైసీపీని డిపాజిట్ కూడా రాకుండా ఓడించడం వెనుక చాలా సంగతే ఉంది. క్యాడర్ కష్టపడిందా.. అధికారంతో అక్రమాలు చేసిందా.. ప్రత్యర్థులను - మిగతా3లో




## ఎన్నికల సంఘం ప్రెస్ మీట్

- రాహుల్‌గాంధీ ఆరోపణలకు సమాధానం ఇచ్చే ఛాన్స్..!
- ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు నేషనల్ మీడియా సెంటర్‌లో ప్రెస్‌మీట్
- అదేవిధంగా తాజా రాజకీయ పరిణామాలపై కూడా ఈసీ బ్రీఫింగ్ ఇవ్వనుంది



## బిహార్‌లో స్పెషల్ ఇంటెన్స్ రివిజన్..

- రాహుల్ గాంధీ ఓటు అధికార్ యాత్ర..!
- రాహుల్ 16 రోజుల పాటు 24 జిల్లాల్లోని 118 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటన
- రూ.1,300 కిలోమీటర్ల పొడవైన 16 రోజుల ప్రయాణం బీహార్‌లోని దాదాపు 25 జిల్లాల గుండా సాగనున్నది.

# మళ్లీ భారీ వర్షాలు..

## ప్రజలకు కీలక సూచనలు



- బంగాళాఖాతంలో మరొక అల్పపీడనం ఏర్పడే అవకాశం
- దక్షిణ ఛత్తీస్‌గఢ్, దాని పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం
- అల్పపీడన ప్రభావంతో రానున్న మూడ్రోజులపాటు కోస్తాలో చెదురుమదురుగా భారీ నుంచి అతి భారీ వర్షాలు
- ఇక రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

**అమరావతి**

వాయువ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరొక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. భారత వాతావరణ శాఖ సూచన మేరకు దక్షిణ ఛత్తీస్‌గఢ్, దాని పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతోందని చెప్పింది. అల్పపీడన ప్రభావంతో రానున్న మూడ్రోజులపాటు కోస్తాలో చెదురుమదురుగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది. ఇక రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ. ఈ నేపథ్యంలో మంగళవారం వరకు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని మత్స్యకారులకు సూచించింది. మరోవైపు ఈదురు గాలులతోపాటు భారీ వర్షాల నేపథ్యంలో చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండవద్దని ప్రజలను హెచ్చరించింది. అదే విధంగా లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అలాగే పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఇక అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం - మిగతా3లో



## ఉచిత బస్సు కేవలం ప్రయాణం కాదు

- ఉచిత బస్సు టికెట్ అనేది నమ్మకానికి నిదర్శనం... స్వేచ్ఛకు, గౌరవానికి ప్రతీక.
- ఇది ప్రయాణం కాదు ఓ కదలిక, స్వేచ్ఛాయుత, సమాన అవకాశం.
- రాష్ట్రంలో సుమారు 2.62 కోట్ల మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా లాభం చేకూరనుంది.

**అమరావతి**

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళల కోసం కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకాన్ని కానుకగా ప్రకటించింది. సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన ఈ పథకాన్ని - మిగతా3లో

## ట్రంప్- పుతిన్ ప్రయత్నాలు భేష్..

- 'అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా అధినేత పుతిన్ ల మధ్య అలాస్కాలో జరిగిన సమావేశాన్ని స్వాగతిస్తున్నాం
- శాంతి సాధన దిశగా వారి ప్రయత్నాలు ఎంతో ప్రశంసనీయం
- ఈ భేటీలో సాధించిన పురోగతిని అభినందిస్తున్నాం
- చర్చలు, దౌత్యం ద్వారా మాత్రమే సమస్య పరిష్కారానికి ముందుకెళ్లాలి



## పులివెందుల, ఒంటిమిట్ట పోలింగ్ సమాచారం ఇవ్వండి

రాష్ట్ర ఎన్నికల సంఘానికి వైఎస్సార్‌సీపీ వినతి పత్రాలు

మొత్తం ఏడు అంశాలకు సంబంధించిన వివరాలు కావాలంటూ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి లేఖలు



**తాడేపల్లి**

ప్రజాస్వామ్యాన్ని పట్టపగలు ఖూనీ చేస్తూ, అత్యంత దారుణంగా, ఏకపక్షంగా నిర్వహించిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలపై వైఎస్సార్‌సీపీ పోరాటం కొనసాగిస్తోంది. ఆ దిశలోనే ఆ రెండు ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి.. "పోలింగ్ స్టేషన్లు, ఆయా ప్రాంగణాల సీసీ కెమెరా ఫుటేజ్, పలు ఘటనలకు సంబంధించిన వీడియో కవరేజ్, పోలింగ్‌కు సంబంధించిన వెబ్‌కాస్టింగ్, ఆ రోజు పోలింగ్ బూత్‌ల్లో కూర్చున్న ఏజెంట్ల పేర్లు జాబితా.. ..పోలింగ్ ఆఫీసర్ (పీఓ) డైరీ, ఫామ్-12. - మిగతా3లో

# ట్రంప్- పుతిన్ ప్రయత్నాలు భేష్

**ఇంటర్నెట్ డెస్క్:** ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే ప్రయత్నాల్లో భాగంగా అలాస్కా వేదికగా అమెరికా, రష్యా అధ్యక్షుల మధ్య జరిగిన సమావేశాన్ని భారత్ స్వాగతించింది. ఈ భేటీలో భాగంగా సాధించిన పురోగతిని అభినందిస్తున్నట్లు పేర్కొంది. భారత విదేశాంగశాఖ ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. "అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా అధినేత పుతిన్ ల మధ్య అలాస్కాలో జరిగిన సమావేశాన్ని స్వాగతిస్తున్నాం. శాంతి సాధన దిశగా వారి ప్రయత్నాలు ఎంతో ప్రశంసనీయం. ఈ భేటీలో సాధించిన పురోగతిని అభినందిస్తున్నాం. చర్చలు, దౌత్యం ద్వారా మాత్రమే సమస్య పరిష్కారానికి ముందుకెళ్లాలి. ఉక్రెయిన్ సంక్షోభానికి వీలైనంత త్వరగా తెరపడాలని ప్రపంచం కోరుకుంటోంది" అని విదేశాంగశాఖ తన ప్రకటనలో పేర్కొంది. ట్రంప్, పుతిన్‌లు భేటీ అయ్యేందుకు ముందుకు రావడాన్ని కూడా భారత్ ఇటీవల స్వాగతించిన విషయం తెలిసిందే. "ఉక్రెయిన్ సంక్షోభానికి ముగింపు పలికేందుకు ఇదో అవకాశంగా భావిస్తున్నాం. ఇది యుద్ధాల కాలం కాదన్న ప్రధాని నరేంద్ర మోదీ సందేశానికి ఈ ప్రయత్నాలు దోహదం చేస్తాయి" అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ ఓ




ప్రకటనలో పేర్కొన్నారు. కాగా, అమెరికాలోని అలాస్కా వేదికగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య జరిగిన కీలక భేటీ ముగిసింది. భారత కాలమాన ప్రకారం శుక్రవారం(ఆగస్టు 15వ తేదీ) అర్ధరాత్రి గం. 12.30 ని.లు దాటాకా ఇరువురి అధ్యక్షుల మధ్య దాదాపు మూడు గంటల పాటు సాగిన ఈ భేటీ.. ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి ఎలాంటి ఒప్పందం కుదరకుండానే ముగిసిపోయింది వీరి భేటీపై ప్రపంచ దేశాలన్నీ ఉత్కంఠగా ఎదురుచూసినప్పటికీ అనుకున్న ఫలితం మాత్రం దక్కలేదు. అయితే, వీరి మధ్య మరో సమావేశం రష్యాలో జరగనుందని పుతిన్ చివరలో ట్విస్ట్ ఇచ్చారు. కీలక సమావేశం అనంతరం ఇద్దరు నేతలు భేటీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. సమావేశంలో అనేక విషయాలు చర్చకు వచ్చాయి. కానీ, యుద్ధానికి సంబంధించిన తుది ఒప్పందం మాత్రం కుదరలేదన్నారు. ఈ చర్చల్లో ఎంతో పురోగతి ఉందన్నారు. అయితే కొన్ని సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉందని వెల్లడించారు. చాలా అంశాలను ఇద్దరం అంగీకరించాం. అయితే, కొన్ని ఇంకా మిగిలే ఉన్నాయన్నారు. అన్ని విషయాలను పరిష్కరించుకొని అధికారికంగా అగ్రిమెంట్‌పై సంతకం చేసే వరకు ఒప్పందం కుదరనట్టే అవుతుంది. త్వరలో తాను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, యురోపియన్ యూనియన్ నేతలతో మాట్లాడతానని ట్రంప్ తెలిపారు. తాను మళ్లీ పుతిన్‌ను కలుస్తానని చెప్పుకొచ్చారు. మరొకవైపు ఒప్పందం చేసుకోవాలని జెలెన్‌స్కీకి సూచిస్తానని ట్రంప్ తెలిపారు. కానీ ఏం జరుగుతుందో తెలియదన్నారు. 'రష్యా చాలా శక్తిమంతమైన దేశం. పుతిన్-జెలెన్‌స్కీల సమావేశం జరుగుతుందని ఆశిస్తున్నా. అందులో నేను కూడా చేరే అవకాశం ఉందన్నారు ట్రంప్.

# ట్రంప్ నిర్ణయంపై డెమోక్రాటిక్ ప్యానల్ విమర్శ

**న్యూయార్క్ :** రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తున్న విషయంలో అమెరికాలో రాజకీయ వేడి రాజుకుంది. భారత్‌పై 50 శాతం మేర భారీ సుంకాలు (టారిఫ్‌లు) విధించాలన్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాన్ని... డెమొక్రాటిక్ పార్టీ విదేశీ వ్యవహారాల కమిటీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇలాంటి చర్యల వల్ల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను నిలువరించలేమని, ఉక్రెయిన్ పై పుతిన్ పై దాడిని ఆపలేమని స్పష్టం చేసింది."భారత్‌పై సుంకాలు విధించడం వల్ల పుతిన్ ఆగిపోరు. ట్రంప్ నిజంగా రష్యా దురాక్రమణను అడ్డుకోవాలని అనుకుంటే పుతిన్‌ను శిక్షించాలి. ఉక్రెయిన్‌కు అవసరమైన సైనిక సహాయాన్ని అందించాలి. మిగతావన్నీ కేవలం కంటితుడుపు చర్యలే అవుతాయి" అని హౌస్ ఫారెన్ అఫైర్స్ కమిటీకి చెందిన డెమోక్రాటిక్ ప్యానెల్ ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ వ్యాఖ్యలు వెలువడటానికి ముందు, అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ భారత్‌కు పరోక్షంగా హెచ్చరికలు జారీ చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొనసాగిస్తే ద్వితీయ శ్రేణి సుంకాలను మరింత పెంచే అవకాశం ఉందని ఆయన బ్లూమ్‌బర్గ్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. అలాస్కాలో ట్రంప్, పుతిన్‌ల మధ్య ముగిసిన చర్చలు ఫలించకపోతే తదుపరి చర్యలు తీవ్రంగా ఉండొచ్చని ఆయన అన్నారు."రష్యా చమురు కొంటున్నందుకు భారతీయులపై మేం ఇప్పటికే ద్వితీయ శ్రేణి సుంకాలను విధించాం. పరిస్థితులు అనుకూలంగా లేకపోతే, ఈ ఆంక్షలు లేదా సుంకాలను మరింత పెంచే అవకాశాలు ఉన్నాయి" అని బెస్సెంట్ వివరించారు. రష్యా నుంచి అత్యధికంగా చమురు కొనుగోలు చేస్తున్నది చైనా కదా అని ప్రశ్నించగా...



"అధ్యక్షుడు ట్రంప్ తనకు అనుకూలంగా పరిస్థితులను మార్చుకోవడంలో దిట్ట. అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను పుతిన్ ముందు ట్రంప్ ఉంచారు" అని బెస్సెంట్ పేర్కొన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో డెమొక్రాటిక్ ప్యానల్ కీలక వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

**డోనాల్డ్ ట్రంప్ తో ఉక్రెయిన్ అధ్యక్షుడు భేటీ**

ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే దిశగా దౌత్యపరమైన ప్రయత్నాలు ఒక్కసారిగా వేగవంతమయ్యాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అమెరికాలోని అలాస్కాలో చర్చలు జరిపిన కొద్ది గంటలకే, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక చర్యలకు ఉపక్రమించారు. ఈ క్రమంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీతో ఆయన శనివారం ఫోన్‌లో సుదీర్ఘంగా మాట్లాడారు. అనంతరం, సోమవారం వాషింగ్టన్‌లో వ్యక్తిగతంగా సమావేశం కావాలని జెలెన్‌స్కీని ఆహ్వానించారు. ఈ భేటీలో యుద్ధ నివారణ, హింసకు ముగింపు పలికే అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. ఈ విషయాన్ని జెలెన్‌స్కీ స్వయంగా సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. "అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో సుదీర్ఘంగా, ఫలప్రదంగా చర్చలు జరిపాం. శాంతిని నెలకొల్పేందుకు గరిష్ఠ స్థాయిలో కృషి చేయడానికి ఉక్రెయిన్ సిద్ధంగా ఉందని పునరుద్ఘాటించాం. రష్యా నేతతో జరిగిన సమావేశం, చర్చకు వచ్చిన ప్రధాన అంశాలను ట్రంప్ నాకు వివరించారు" అని జెలెన్‌స్కీ తెలిపారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో అమెరికా సానుకూల ప్రభావం చూపడం చాలా ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, అమెరికా, రష్యా, ఉక్రెయిన్ మధ్య త్రైపాక్షిక సమావేశం నిర్వహించాలన్న ట్రంప్ ప్రతిపాదనకు తాము మద్దతు ఇస్తున్నట్లు జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. కీలకమైన సమస్యలను నేతల స్థాయిలో చర్చించడం ద్వారానే పరిష్కరించగలమని, అందుకు ఈ ఫార్మాట్ సరైనదని ఉక్రెయిన్ భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. "సోమవారం వాషింగ్టన్‌లో ట్రంప్‌తో భేటీ అయి అన్ని వివరాలపై చర్చిస్తాను. ఈ ఆహ్వానానికి నేను కృతజ్ఞుడను" అని ఆయన తన పోస్టులో రాసుకొచ్చారు. మరోవైపు, అలాస్కాలో పుతిన్‌తో జరిగిన ట్రంప్ సమావేశంలో చర్చలు ముందుకు సాగినప్పటికీ, ఎలాంటి కచ్చితమైన ఒప్పందం కుదరలేదని వైట్ హౌస్ వర్గాలు తెలిపాయి. చర్చల అనంతరం పుతిన్ మాట్లాడుతూ, ఉక్రెయిన్‌పై ఇరు నేతల మధ్య ఒక అవగాహన కుదిరిందని పేర్కొన్నారు. అయితే, ట్రంప్ దీనిపై స్పందిస్తూ, "ఒక ఒప్పందం కుదిరే వరకు ఎలాంటి అంగీకారం లేదు" అని స్పష్టం చేశారు. సంక్షోభానికి మూలకారణాలను తొలగిస్తేనే శాంతి సాధ్యమని పుతిన్ అన్నారు. దాదాపు దశాబ్దం తర్వాత ఒక రష్యా అధ్యక్షుడు అమెరికాలో పర్యటించడం ఇదే తొలిసారి.

# మీకో, మీ మంత్రికో, మీ ఎమ్మెల్యేకో జరిగితే ఇలాగే చేస్తారా?

జమ్ము కశ్మీర్ కిష్తవాడ్ జిల్లా చోసితీ గ్రామంలో ఫ్లాష్‌ఫ్లడ్ సహాయక చర్యలు మూడో రోజుకి చేరాయి. ఇప్పటిదాకా 60 మంది మరణించగా.. గల్లంతైన 80 మంది కోసం(ఆ సంఖ్యే ఎక్కువే ఉండొచ్చని తెలుస్తోంది) గాలింపు కొనసాగుతోందని అధికారులు ప్రకటించారు. అదే సమయంలో స్థానికుల ఆగ్రహమూ తారాస్థాయికి చేరింది. అందుకు అక్కడి ప్రజాప్రతినిధులు తీరే కారణంగా తెలుస్తోంది. గురువారం మధ్యాహ్నం క్లౌడ్‌బరస్ట్ కారణంగా మెరుపు వరదలు చోసితీని ముంచెత్తాయి. బురద నుంచి శకలాలను తొలగిస్తున్న కొద్దీ.. మృతదేహాలు బయటపడుతూ వస్తున్నాయి. దీంతో గల్లంతైన వాళ్ల కుటుంబ సభ్యుల్లో ఆందోళన పెరిగిపోతోంది. ఈ క్రమంలో.. జమ్ము కశ్మీర్ ఒమర్ అబ్దుల్లా శనివారం ఆ ప్రాంతంలో పర్యటించగా.. స్థానికుడి నుంచి ఆయనకు నిలదీత ఎదురైంది. "పోలీసులు, సైన్యం మా వాళ్ల జాడ కోసం అహర్నిశలు ఇక్కడ కష్టపడుతున్నారు. మేమూ మాకు చేతనైన ప్రయత్నాలు చేస్తున్నాం. ఇక్కడ 20 జేసీబీలు ఉన్నాయి.కానీ, ఇందులో రెండే పని చేస్తున్నాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు పదే పదే ఇక్కడికి వస్తున్నారు. ఫొటోలకు ఫోజులిస్తున్నారు. దీంతో సహాయక చర్యలు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. గత మూడురోజుల్లో ఇక్కడ రెండే రెండు పెద్ద బండరాళ్లను తొలగించారంటే పరిస్థితి అర్థం చేసుకోండి. మాకు కుటుంబాలు లేవా?. కనీసం మా వాళ్ల శవాలనైనా మాకు అప్పగించండి" అని ఎన్డీటీవీతో బాధితుడొకరు తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. సరిగ్గా అదే సమయంలో సీఎం ఒమర్ అబ్దుల్లా అటుగా వచ్చారు. ఏం జరిగిందో చెప్పమంటూ ఆ వ్యక్తిని ఆరా తీశారు. జరిగిందంతా చెప్పి.. కనీసం తమవాళ్ల మృతదేహాలనైనా అప్పగించాలని కోరాడా వ్యక్తి. జరుగుతోంది అదేనని.. ఘటన జరిగిన నాటి సహాయక





చర్యలు కొనసాగుతున్నాయని ఆ వ్యక్తికి సీఎం బదులిచ్చారు. ఈ క్రమంలో.. అతను మరోసారి తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. "సర్.. నేను చెప్పేది ఓసారి వినండి. నా కుటుంబం నుంచి 13 మంది జాడ లేకుండా పోయారు(తమ పిల్లల ఆచూకీ లేదంటూ పలువురు ఆ సమయంలో గట్టిగా రోదించారు). ఎమ్మెల్యేలు, మంత్రులు పది పదిసార్లు ఇక్కడికి వస్తున్నారు. జేసీబీలను ఆపేయించి ఫొటోలు దిగుతున్నారు. మేం నిస్సహాయంగా చూస్తూ ఉండిపోతున్నాం" అని వివరించాడు. విషాదంతో చాలా కుటుంబాలు బాధపడుతున్నాయని, అది తాను అర్థం చేసుకోగలనని సీఎం ఫరూక్ అబ్దుల్లా అన్నారు. దీంతో ఆ యువకుడు.. మీకో, మీ ఎమ్మెల్యేకో, మీ మంత్రికో జరిగితే ఇలాగే చేస్తారా?.. త్వరగతిన చర్యలు తీసుకుంటారు కదా అని నిలదీశాడా వ్యక్తి. దీంతో అధికారులను పిలిపించిన సీఎం ఫరూక్ అబ్దుల్లా.. సహాయక చర్యలు త్వరగతిన జరిగేలా చూడాలంటూ ఆదేశాలు జారీ చేశారు.

## ఉడుపిలో భక్తులు శ్రీకృష్ణాష్టమి వేడుకల కోసం నెల రోజులు వేచిచూడాల్సిందే.. ఎందుకంటే..!

ఉడుపిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రతి ఏటా ఘనంగా జరుగుతాయి. శ్రీకృష్ణ మఠం వారు నిర్వహించే ఈ వేడుకలను చూసేందుకు లక్షల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. అయితే ఈ ఏడాది ఉడుపిలో జన్మాష్టమి వేడుకలు నెల ఆలస్యంగా జరగనున్నాయి. సాధారణంగా దేశమంతటా కృష్ణాష్టమి వేడుకల కోసం చాంద్రమాన క్యాలెండర్‌ను అనుసరిస్తారు. కానీ ఉడుపిలో శ్రీకృష్ణ మఠం వారు మాత్రం సూర్యమాన క్యాలెండర్‌ను అనుసరిస్తూ వస్తున్నారు. సూర్యమాన క్యాలెండర్ ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్ 14న రోహిణీ నక్షత్రం అష్టిమి తిథితో కలువనుంది. శ్రీకృష్ణ మఠం వారు అదేరోజు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించాలని నిర్ణయించారు. అయితే అర్ఘ్య ప్రధానం లాంటి ప్రతీకాత్మక క్రతువులను మాత్రం ఇవాళ జరిపించారు. దాంతో ఇవాళ ఉడుపికి చేరుకున్న భక్తులు, పూలు అమ్ముకోవడం వచ్చిన వ్యాపారులు నిరుత్సాహానికి గురయ్యారు. వేడుకలు చూస్తామని వచ్చిన భక్తులు.. అసలైన వేడుకలు వచ్చే నెల 14న జరుగుతాయని తెలుసుకుని నిరుత్సాహానికి గురయ్యారు. పూల వ్యాపారులు అమ్ముడుపోని పూలతో దిగాలుగా కనిపించారు. అంటే వేడుకల వాయిదావల్ల కేవలం భక్తులే కాకుండా అక్కడి చిరు వ్యాపారులు కూడా ఆర్థికంగా నష్టపోవాల్సి వచ్చింది. అయితే వచ్చే నెల 14న జరిగే వేడుకలు తమ నష్టాన్ని పూడుస్తాయని వారు



ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికల సంఘం ప్రెస్ మీట్

కేంద్ర ఎన్నికల సంఘం ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించనుంది. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు దేశ రాజధాని ఢిల్లీలోని నేషనల్ మీడియా సెంటర్‌లో ఈ ప్రెస్‌మీట్ జరగనుంది. ఎన్నికల సంఘం అధికార బీజేపీకి అనుకూలంగా ఓట్ల చోరీకి పాల్పడుతున్నదని ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో




ఈసీ ప్రెస్ మీట్ నిర్వహించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ప్రెస్‌మీట్‌లో రాహుల్‌గాంధీ ఆరోపణలకు ఈసీ సమాధానం ఇచ్చే అవకాశం ఉంది. అదేవిధంగా తాజా రాజకీయ పరిణామాలపై కూడా ఈసీ బ్రీఫింగ్ ఇవ్వనుంది. కాగా బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈసీ అక్కడ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ఓటర్ల జాబితాను సవరించింది. దీనిపై కాంగ్రెస్ సహా విపక్షాలన్నీ విమర్శలు గుప్పిస్తున్నాయి. ఏ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల జరిగినా అక్కడ అధికార బీజేపీకి తోడ్పడేలా ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాల్లో అవకతవకలకు పాల్పడుతోందని ఆరోపిస్తున్నాయి. మహారాష్ట్ర, కర్ణాటక, హర్యానా ఎన్నికల సందర్భంగా కూడా ఈసీ ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడిందని రాహుల్‌గాంధీ ఆరోపించారు. తాజాగా బీహార్లో కూడా అదే పనిచేశారని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఈసీ ప్రెస్ మీట్ నిర్వహిస్తుండటం ఆసక్తికరంగా మారింది.

## బిహార్‌లో స్పెషల్ ఇంటెన్స్ రివిజన్



బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నేపథ్యంలో కాంగ్రెస్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ నెల 17 నుంచి బిహార్‌లో ఓటు అధికార్ యాత్ర చేపట్టనున్నారు. రాహుల్ 16 రోజుల పాటు 24 జిల్లాల్లోని 118 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటన కొనసాగుతుందని ఎంపీ అఖిలేష్ సింగ్ తెలిపారు. ఈ మేరకు అన్ని సన్నాహాలను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. రూ.1,300 కిలోమీటర్ల పొడవైన 16 రోజుల ప్రయాణం బీహార్‌లోని దాదాపు 25 జిల్లాల గుండా సాగనున్నది. అఖిల భారత కూటమిలోని అన్ని పార్టీల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్నారు. బిహార్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు తేజస్వి యాదవ్ సైతం రాహుల్‌తో కలిసి యాత్రలో పాల్గొంటారు. రాహుల్ గాంధీ దేశంలో ఓటును బలోపేతం చేయడానికి బయలుదేరారని కాంగ్రెస్ ఇన్‌చార్జి కృష్ణ తెలిపారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, ఓటర్లను బలోపేతం చేయడానికి రాహుల్ గాంధీ ఓటర్ల హక్కుల యాత్రను చేపడుతున్నారు. ఆయన ప్రజా కోర్టుకు చేరుకుని, భారత రాజ్యాంగాన్ని బలోపేతం చేయాలంటే, ఇక్కడి ఓటర్లను బలోపేతం చేయాలని ప్రజలకు చెబుతారు. బీహార్‌లో ఓటర్ల జాబితాలో సవరణకు వ్యతిరేకంగా, ఓటర్ల చోరీకి వ్యతిరేకంగా పోరాటం ఒక ప్రజా ఉద్యమంగా మార్చడానికి యాత్ర జరుగుతోందని ఆయన అన్నారు. యాత్ర రోహ్తాస్ నుంచి మొదలై.. సెప్టెంబర్ ఒకటిన పాట్నాకు చేరుకుంటుందని వివరించారు.

## కోటి ఉద్యోగాలు.. పరిశ్రమలకు ఉచిత భూములు.. నితీష్ ఎన్నికల హామీలివే..



**పట్నా:** బీహార్‌లో ఈ ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం నితీష్ కుమార్ పలు ఎన్నికల హామీలను గుప్పించారు. తమ ప్రభుత్వం రాబోయే ఐదేళ్లలో యువతకు కోటి ఉద్యోగాలు కల్పిస్తుందన్నారు. 2020లో 'సాత్ నిశ్చయ్-2' కార్యక్రమం కింద నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రభుత్వ ఉద్యోగాలు, ఇతర ఉపాధి మార్గాల ద్వారా ప్రభుత్వం ఇప్పటికే 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిందని సిఎం వివరించారు. సీఎం నితీష్ కుమార్ తన 'ఎక్స్' ఖాతాలో తమ ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను తెలియజేశారు. తమ ప్రభుత్వం కొత్త వ్యాపారాలకు ప్రోత్సాహకాలను అందిస్తుందని, బీహార్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే వ్యవస్థాపకులకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని అందిస్తామని తెలిపారు. తమ ప్రభుత్వం రాబోయే ఐదేళ్లలో కోటి మంది యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. బీహార్‌లో పరిశ్రమలను ప్రోత్సహించేందుకు సీఎం నితీష్ కుమార్ చేసిన ప్రధాన హామీలివే..

**ప్రోత్సాహకాలు రెట్టింపు**

మూలధన సబ్సిడీ, వడ్డీ సబ్సిడీ, జీఎస్‌టీ రీయంబర్స్‌మెంట్ కోసం అందించిన మొత్తాన్ని రెట్టింపు చేయడం.

**పరిశ్రమలకు భూమి**

పరిశ్రమల స్థాపన కోసం ప్రతి జిల్లాలో భూమిని కేటాయించనున్నారు.

**ఉపాధికి ఉచిత భూమి**

అధికంగా ఉపాధిని కల్పించే పరిశ్రమలకు ఉచితంగా భూమి ఇవ్వనున్నారు.

**భూ వివాదాల పరిష్కారం**

పరిశ్రమల కోసం కేటాయించిన భూమికి సంబంధించిన ఏవైనా వివాదాలు వెంటనే పరిష్కరించనున్నారు.

**కాలపరిమితి ప్రయోజనాలు**

ఈ ప్రయోజనాలు రాబోయే ఆరు నెలల్లో పరిశ్రమలను స్థాపించే వ్యవస్థాపకులకు అందనున్నాయి.

# టీడీపీ ఆన్ రికార్డ్

-మొదటిపేజీ తరువాయి

భయపెట్టిందా.. లేక జగన్‌పైనే వ్యతిరేకత వచ్చిందా.. ఇలా ఎన్నిరకాల వాదనలున్నా.. సరే మొత్తానికి ఆన్ రికార్డ్ టీడీపీ అక్కడ గెలిచింది. దీనికి కారణం కుప్పం.. సాధారణంగా ముఖ్యమంత్రి అభ్యర్థులు పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో ప్రత్యర్థి పార్టీలు అంత దృష్టి పెట్టవ్.. వాళు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న నేత నియోజకవర్గంలో రాజకీయ ఫిరాయింపులని ప్రోత్సహించడం లాంటివి కూడా చేయరు.. అదంతా వైఎస్ చంద్రబాబు జమానా వరకూ సాగింది. ఆ తర్వాత పరిస్థితులు మారిపోయాయి. 2017లో కడప జిల్లాలో బీటెక్ రవిని స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీగా టీడీపీ గెలిపించుకోగలిగింది. చంద్రబాబు తన జిల్లాలో రాజకీయం చేస్తే.. జగన్ ఏకంగా ఆయన నియోజకవర్గంలోనే చేశారు. 2021 స్థానిక ఎన్నికల్లో కుప్పం మునిసిపాలిటీతో పాటు.. నియోజకవర్గంలోని అన్ని జెడ్పీటీసీలను.. ఎంపీటీసీలను కూడా వైసీపీ కైవసం చేసుకుంది.పులివెందులలో టీడీపీ దౌర్జన్యాలు చేసిందని.. ఓటర్లను బయటకు రానివ్వకుండా రిగ్గింగ్ చేసుకుందని వైసీపీ ఆరోపిస్తోంది. మరి ఆ రోజు.. కుప్పంలో జరిగింది కూడా అదే. కుప్పం మునిసిపల్ ఎన్నికల్లో టీడీపీ కార్యకర్తలపై దాడులు జరిగాయి. జర్నలిస్టులను కూడా కొట్టారు. ఆ నియోజకవర్గం మొత్తం టీడీపీ బయటకు రాకుండానే చేశారు.కుప్పంలో చంద్రబాబు అప్పటికే 7సార్లు ఎమ్మెల్యే. ప్రత్యర్థి పార్టీకి అంతగా పట్టు లేదు. కానీ 2021లో కుప్పం పరిధిలోని 89 పంచాయతీల్లో వైసీపీ 74చోట్ల గెలిచింది. నియోజకవర్గంలోని 4 మండలాలు వైసీపీ పరం అయ్యాయి. ఇక నాలుగు జెడ్పీటీసీ స్థానాల్లో అయితే.. ఏకంగా 17వేలు, 16వేలు, 11 వేల చొప్పున మెజార్టీలు వచ్చాయి. 68 ఎంపీటీసీ స్థానాల్లో 63 వైసీపీవే..! పెద్దిరెడ్డి కుప్పంలోనే క్యాంప్ వేసి మరీ ఎన్నికల్లో ఈ రిజల్ట్ తెప్పించారు. "చంద్రబాబు ఇలాకాలో 90శాతానికి పైగా సీట్లు అప్పట్లో వైసీపీ తన ఖాతాలో వేసుకుంది. మరిప్పుడు ఒక్క చోట ఓడిపోతేనే గగ్గోలు పెడుతున్నారు ఎందుకు" అంటూ టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. కుప్పంలో గెలుపొందిన వైసీపీ అక్కడితో ఆగలేదు.. చాలా అత్యుత్సాహం ప్రదర్శించింది. చంద్రబాబు ఓడిపోయాడని.. కూలిపోయాడని... ప్రచారం ప్రారంభించింది. జెడ్పీ ఓట్ల లెక్కల ప్రకారం చంద్రబాబు కంటే 62వేల ఓట్లు మెజార్టీ వచ్చిందని చెప్పింది. దీనికి కుప్పం మునిసిపాలిటీమెజార్టీ అదనం.. అది కూడా కలుపుకుంటే 75వేల ఓట్లు మెజార్టీ...వైనాట్ 175 స్లోగన్‌కు అదే బీజం కూడా..! అప్పట్లో నియోజకవర్గం మొత్తం కొల్లగొట్టిన వైసీపీ ఇప్పుడు రెండు జెడ్పీటీసీ ఓటములను జీర్ణించుకోలేకపోయింది.వైసీపీ లెక్క ప్రకారం చంద్రబాబుకు అప్పటికే ఉన్న మెజార్టీని దాటుకుని 75వేలు ఓట్లు పెరిగాయంటే.. దాదాపు లక్ష ఓట్లు టర్న్ అయినట్లు. కానీ 2024 రిజల్ట్ మాత్రం వేరు. చంద్రబాబు తనకు అంతకు ముందు వచ్చిన దానికంటే.. 18వేలు పెంచుకున్నారు. మరి ఈ లక్ష ఓట్లు ఏమయ్యాయి. ఇక జగన్ తనకు ఉన్న 90వేల మెజార్టీ నుంచి 60వేలకు పడిపోయారు. దీనిని బట్టే పులివెందులలో జగన్ ప్రాభవం తగ్గినట్లు కనిపిస్తోంది. అప్పట్లో కుప్పం ఒక్కదానితోనే ఆగలేదు.. జిల్లా మొత్తంలో 65 జెడ్పీ స్థానాలుంటే.. 65 వైసీపీనే గెలిచింది. ఇందులో ఏకంగా 33 స్థానాలు ఏకగ్రీవాలయ్యాయి. ఇలాంటి పరిస్థితి ఎంజాయ్ చేసిన వైసీపీ ఇప్పుడు రెండు ఓటములను తీసుకోలేకపోతోంది.కుప్పంలో జరిగిన హంగామాను తెలుగుదేశం చాలా సీరియస్‌గా తీసుకుంది. అందుకే పులివెందులను టార్గెట్ చేసింది. జగన్ నేరుగా ఓడించడం సాధ్యం కాదు అని తెలిసి.. అక్కడ దెబ్బకొట్టడానికి తగిన అవకాశం కోసం చూసింది. మరో ఏడాదిలోనే స్థానిక ఎన్నికలున్నాయి. మామూలుగానే టీడీపీ స్థానిక ఎన్నికలను వేగంగా పెట్టదు. ఇలాంటి పరిస్థితుల్లో ఉపఎన్నిక పెట్టడం.. అది కూడా పులివెందులలో పెట్టడం అంటే ఓ రకంగా రిస్క్ తీసుకున్నట్లు అర్థం. లోకేష్ నేరుగా ఇన్వాల్వ్ అయి... పులివెందుల ఎన్నికకు చొరవ చూపినట్లు తెలుస్తోంది. కచ్చితంగా గెలిచి తీరాలన్న టాస్క్ ఇచ్చిన తర్వాత.. గెలిచి తీరతామన్న నమ్మకంతోనే ముందుకెళ్లారు. జగన్‌ను మొన్నటి ఎన్నికల్లో ఎదుర్కొన్న బీటెక్‌రవి భార్య లతా రెడ్డిని రంగంలోకి దింపారు. గురి చూసి వైఎస్ కుటుంబం కుంభస్థలాన్ని కొట్టారు.కుప్పంలో తెలుగుదేశం నాలుగు చోట్ల కలిపి 20వేల ఓట్లు అయినా సాధించింది. కానీ.. పులివెందులలో వైఎస్సార్సీపీకి డిపాజిట్ రాలేదు. 7వేలకు పైగా ఓట్లు పోలైతే... 683 ఓట్లు మాత్రమే వచ్చాయి. తెలుగుదేశం అసలు ఓటర్లను ఇళ్లనుంచి బయటకు రానివ్వకుండా మొత్తం రిగ్గింగ్ చేసుకుందని వైసీపీ ఆరోపణ. చాలా చోట్ల దొంగ ఓట్లు వేసిన ఆధారాలను ఆ పార్టీ అధినేత బయటపెట్టారు. జమ్మలమడుగు, కమలాపురం, ప్రొద్దుటూరు నుంచి ఓట్లు వేశారని చెప్పారు. ఇవే తరహా ఆరోపణలు కుప్పం ఎలక్షన్‌లోన వచ్చాయి. మేం రిగ్గింగ్ చేసుకుంటే.. "ఓటింగ్ 74శాతమే ఎందుకవుతుంది.. 90శాతం చేసుకునే వాళ్లం కదా.." అని టీడీపీ అంటోంది.తెలుగుదేశం దూకుడుగా వెళ్లినట్లు కనిపిస్తున్నా.. కొన్ని చోట్ల వైసీపీ ఓటర్లు కూడా ఓటింగ్‌కు నిరాసక్తత చూపారు. కొన్నేళ్లుగా నియోజకవర్గంలో వైఎస్ అవినాష్‌రెడ్డి హవానే సాగుతోంది. జగన్ సొంత నియోజకవర్గంపై పెద్దగా దృష్టి సారించడం లేదు. వైఎస్ అవినాష్‌పై కోపం ఉన్న వాళ్లు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. ఇలా చేస్తే అయినా జగన్‌కు విషయం అర్థం అవుతుంది అనుకున్న వాళ్లు కూడా ఉన్నారు. ఆ వీడియోలు కూడా బయటకు వచ్చాయి. సరే ఏదైతే ఏంటి.. మొత్తానికి మొట్టమొదటి సారి తెలుగుదేశం పులివెందులలో జెండా ఎగరేస్తే.. 45ఏళ్ల తర్వాత వైఎస్ కుటుంబం ఓటమిని ఎదుర్కొంది. వై నాట్ కుప్పం అంటూ ఆరోజు.. చేసిన దానికి వై నాట్ పులివెందుల అంటూ వీళ్లు బదులిచ్చారు.

# టీడీపీది బలమా..బలుపా...

**కడప :** పులివెందుల జడ్పీటీసీని అధికార టీడీపీ కైవశం చేసుకుంది. ఇది జగన్‌కు ఎదురు దెబ్బ అని వైసీపీ మరింత నీరసించిపోతుందని టీడీపీ శ్రేణులు సంబరపడుతున్నాయి. పులివెందుల గడ్డా ఇకపై జగన్ అడ్డా కాదని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే సీన్ రిపీట్ అవుతుందని జోస్యం చెబుతున్నాయి. ఇదంతా దొంగ ఓట్లతో సాధించిన విజయమని కచ్చితంగా నిజమైన ఓట్లతో తాము గెలిచి చూపిస్తామని వైసీపీ శపథం చేస్తోంది. ఇంతకీ ఈ విజయాన్ని ఎలా చూడాలి. ఇది టీడీపీ బలానికి ప్రతీకనా లేకా కేవలం వాపేనా అనేది పరిశీలిద్దాం. పులివెందుల అంటేనే వైఎస్ కుటుంబానికి అడ్డా. పార్లమెంట్ ఎన్నికల నుంచి సర్పంచ్ ఎన్నికల వరకు ఆ ఫ్యామిలీయే శాసిస్తుంది. వారు ఎవర్ని నిలబెడితే వాళ్లకే జనం ఓట్లేస్తారు. ఇది అక్కడ ప్రజల ప్రేమాభిమానాలకు నిదర్శనమని వైసీపీ నేతలు చెబుతుంటారు. కానీ అక్కడ ప్రజలకు స్వేచ్ఛ లేకుండా భయపెట్టి ఇలాంటి ప్రొజెక్షన్ ఇస్తుంటారని ప్రత్యర్థుల ఆరోపణ. ఏమైనా సరే ఇప్పటి వరకు వైఎస్ కుటుంబాన్ని దాటి వేరే వ్యక్తులు ఆ ప్రాంతంలో గెలించింది లేదు. అలానే జడ్పీటీసీ కూడా ఆ కుటుంబ ఆధిపత్యం సాగుతూ వచ్చింది. కానీ తొలిసారి ఈ ఉపఎన్నికల్లో టీడీపీ జెండా ఎగరింది. దాదాపు 30 ఏళ్ల తర్వాత పులివెందుల జడ్పీటీసీలో సైకిల్ బెల్ మోగింది. దశాబ్ధాలుగా కొనసాగుతున్న వైఎస్ కుటుంబ ఆధిపత్యానికి ఇది ఎదురుదెబ్బే అనొచ్చు. పులివెందుల జడ్పీటీసీగా ఉన్న తుమ్మల మహేశ్వర్‌రెడ్డి 2023లో ఓ ప్రమాదంలో మృతి చెందారు. అందుకే ఈ స్థానం కోసం ఉప ఎన్నిక జరిగింది. అధికారంలో ఉన్న టీడీపీ, అధికారం కోల్పోయిన వైసీపీ రెండు పార్టీలు కూడా ఈ పులివెందల జడ్పీటీసీ ఉపఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. హోరాహోరీగా ప్రచారం చేశాయి. ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. పులివెందుల గడ్డ వైసీపీ అడ్డా అంటూ ఆపార్టీ రాష్ట్ర స్థాయి నేతలంతా వచ్చి ప్రచారం చేశారు. పులివెందుల అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి వ్యూహాన్ని ఈ ఎన్నికల నుంచే అమలు చేయాలని భావించి టీడీపీ అందుకు తగ్గట్టుగా ప్లాన్ చేసింది. ఈ ఎన్నికల పూర్తి బాధ్యతను ఇద్దరు మంత్రులు, ఇతర సీనియర్ నేతలపై పెట్టింది. నిత్యం వారు పులివెందుల ప్రజల్లోనే ఉంటూ గెలుపు ప్రణాళికలను అమలు చేసారు. జగన్‌కు వ్యతిరేకంగా ఉన్న వర్గాలను చేరదీశారు. వైఎస్ కుటుంబంలోనే జగన్ అంటే పడని వారిని తమవైపు తిప్పుకున్నారు. ఇలా ఆరు నెలలుగా అక్కడ ఆపరేషన్ పులివెందుల చేపట్టారు. అందుకు తగ్గ ఫలితాన్ని రాబట్టారు. అధికారులను, పోలీసులను విచ్చలవిడిగా పార్టీ కార్యకర్తల మాదిరిగా వాడుకున్న టీడీపీ పులివెందులలో అరాచకంగా ఎన్నికలు నిర్వహించిందని వైసీపీ ఆరోపించింది. నిజమైన



ఓటర్లు ఓట్లు వేసుకోలేని విధంగా బూత్ క్యాప్చర్ చేసిందని మండిపడింది. అందుకు తగ్గట్టుగానే కొందరు వ్యక్తులు మీడియాతో మాట్లాడించారు. అటు టీడీపీ కూడా వాళ్లకు కౌంటర్ ఇచ్చింది. దశాబ్ధాలుగా ప్రజలను, నాయకులను బెదిరించి ఏకగ్రీవాలు చేసుకుంటూ వచ్చిన వైసీపీ ఇప్పుడు ఎన్నికలు జరుగుతుంటే తట్టుకోలేకపోతోందని మండిపడింది. వైసీపీ అరాచకాలను పోలీసులు అడ్డుకోవడంతో ప్రజలంతా ప్రశాంతంగా వచ్చి ఓటు వేశారని అన్నారు. ఇంకా చాలా మంది రావాల్సి ఉండేదని కానీ వైసీపీ నేతల బెదిరింపులకు భయపడిపోయారని అంటోంది. పులివెందులలో టీడీపీ అరాచకాలు చేస్తోందని ఆరోపిస్తున్న వైసీపీ నేతలకు గతాన్ని గుర్తు చేస్తున్నారు రాజకీయ విశ్లేషకులు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ప్రాంతంలో కూడా ప్రత్యర్థులు కనీసం నామినేషన్ వేసే అవకాశం లేకుండా చేశారని చెబుతున్నారు. నాడు వైసీపీ నేతలు చేసింది తక్కువ కాదని చెబుతున్నారు. నాడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రచారానికి వెళ్లినా కూడా రానివ్వకుండా చేసిన విషయాన్ని మర్చిపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. పులివెందులలో విజయం సాధించిన టీడీపీ వచ్చే ఎన్నికలలో అసెంబ్లీలో గెలుస్తామని చెప్పడం అతి విశ్వాసం అవుతుంది. ఎందుకంటే గత స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా వైసీపీ ఇలాంటి ప్రయత్నం చేసి బోల్తా పడింది. కుప్పంలో అన్ని లోకల్ బాడీ ఎన్నికల్లో విజయం సాధించింద. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు ఓడిపోతారని ప్రచారం చేసింది. అప్పుడు మంత్రిగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్కడే మకాం వేసి చంద్రబాబును దెబ్బతీసేందుకు ప్రయత్నించారు. కానీ అసెంబ్లీ ఎన్నికలు వచ్చేసరికి సీన్ తిరిగబడింది. కుప్పంలో కాదు రాష్ట్రవ్యాప్తంగా వైసీపీని ప్రజలు తిరస్కరించారు. కేవలం 11 సీట్లే కట్టబెట్టారు. ఆ విషయాన్ని టీడీపీ నేతలు గుర్తు పెట్టుకొని మసులుకోవాలని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల జయాపజయాలు కేవలం స్థానికంగా ఉండే రాజకీయ సమీకరణాలను ఆధారంగా చేసుకొని ఉంటాయి. అంతే కాకుండా అధికారంలో ఉన్న పార్టీకి కొద్దోగొప్ప అనుకూలంగా ఉంటాయి. అంత మాత్రాన నాలుగేళ్ల తర్వాత జరగబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తామని చెప్పుకోవడం అతి విశ్వాసం అవుతుంది. ఈ దెబ్బకు వైసీపీ ఢీలా పడుతుందని ఆ పార్టీ పని అయిపోయిందనే ఆలోచన సరికాదని అంటున్నారు. గత లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా టీడీపీ పని అయిపోయిందని వైసీపీ నేతలు స్టేట్మెంట్‌లు పాస్ చేశారు. ఇప్పుడు వారంతా ఏ పరిస్థితుల్లో ఉన్నారో అందరికీ తెలిసిందే. ఈ విజయం మెట్టుగా ఉపయోగపడుతుంది. అలానే చూడాలని అంటున్నారు

## జగన్ మైండ్ గేమ్ స్టార్ట్...

**గుంటూరు :** వైసీపీ అధినేత జగన్ మైండ్ గేమ్ మొదలుపెట్టినట్లే కనపడుతుంది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నుంచి బీజేపీని దూరం చేయడానికి అవసరమైన విధంగా ఆయన అడుగులు పడుతున్నట్లే ఉంది. సాధారణంగా పోలింగ్ లో తేడాలుంటే ఎన్నికల కమిషన్, బీజేపీపై జగన్ విమర్శలు చేయాల్సి ఉంది. అయితేవాటిని పక్కనపెడుతూ ఓటు చోరీ పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీపై ఆయన మండిపడుతుండటం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఎందుకంటేరాహుల్ గాంధీ బీహార్, మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలను ప్రస్తావించారు కానీ, ఆంధ్రప్రదేశ్ లో 12.5 శాతం పోలింగ్ ఓట్లతో తేడా వచ్చినప్పటికీ దాని ప్రస్తావన లేకపోవడాన్ని జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో హాట్ లైన్ లో టచ్ లో ఉన్నారని వైఎస్ జగన్ ఆరోపించారు. ఇందుకు పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకరించాని కూడా అన్నారు. దీన్ని బట్టి చూస్తే చంద్రబాబు రాహుల్ తో టచ్ లో ఉన్నారంటూ జగన్ చేసిన ప్రయత్నం రాజకీయంగా మైండ్ గేమ్ అని చెప్పాల్సి ఉంటుంది. ఎందుకంటే బీజేపీ, కాంగ్రెస్ లు రానున్న ఎన్నికల్లో తలపడుతున్న సందర్భంలో మరొకసారి చంద్రబాబుతో బీజేపీ చేతులు కలపకుండా చేయకుండా ఉండేదుకు ఈ రకమైన ఆరోపణలు చేస్తున్నట్లు టీడీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. అలాగే పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జి మాణికం ఠాగూర్ పై కడా జగన్ విమర్శలు చేశారు.. మాణికం ఠాకూర్ చంద్రబాబు నాయుడును విమర్శించడం లేదని, ఆయన ప్రభుత్వంలో జరిగే అవినీతిని ఎత్తి చూపడం లేదని, ఏపీలో అధికారంలో ఉన్న పార్టీని వదిలేసి ప్రతిపక్షంలో ఉన్న తమపై విమర్శలు చేయడమంటే లోపాయి కారీ ఒప్పందం ఏమిటో అర్థమవుతుందని వైఎస్ జగన్ వ్యాఖ్యానించడం రాజకీయ ఎత్తుగడల్లో ఒక భాగమేనంటున్నారు.

## ఉచిత బస్సు కేవలం ప్రయాణం కాదు

-మొదటిపేజీ తరువాయి

ప్రారంభించడం గర్వంగా ఉందని మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఎక్స్ లో చేసిన పోస్టులో ఇలా రాసుకొచ్చారు. ఉచిత బస్సు టికెట్ అనేది నమ్మకానికి నిదర్శనం... స్వేచ్ఛకు, గౌరవానికి ప్రతీక. ఇది ప్రయాణం కాదు ఓ కదలిక, స్వేచ్ఛాయుత, సమాన అవకాశం. స్త్రీ శక్తి ద్వారా ఏపీ ప్రభుత్వం మహిళల సాధికారితకు పట్టంకట్టింది. సోదరసోదరీమణులారా...ఈ ప్రయాణాన్ని వేడుకగా నిర్వహించుకుందాం. మీ ఫ్రీ బస్సు టికెట్ తో సెల్ఫీ దిగి ఈ ప్రపంచానికి సాధికారిత అంటే ఎలా ఉంటుందో చూపించండి అంటూ ట్వీట్ చేశారు. రాష్ట్రంలో సుమారు 2.62 కోట్ల మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా లాభం చేకూరనుంది. ఈ పథకం కోసం ప్రభుత్వం ప్రతి నెలా రూ.162 కోట్లు, సంవత్సరానికి దాదాపు రూ.1,942 కోట్లు ఖర్చు చేస్తోంది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ వంటి అన్ని బస్సుల్లో మహిళలు ఎక్కడికైనా, ఎంతదూరమైనా రూపాయి కూడా చెల్లించకుండా ప్రయాణించవచ్చు. ప్రస్తుతం ఏపీఎస్ఆర్టీసీ 11,449 బస్సులను నడుపుతుండగా, వాటిలో 8,458 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. అంటే సుమారు 74 శాతం బస్సుల్లో స్త్రీ శక్తి పథకం కింద మహిళలు ఎలాంటి ఛార్జీలు లేకుండా వెళ్ళే వీలు ఉంటుంది.

## పులివెందుల, ఒంటిమిట్ట పోలింగ్ సమాచారం ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి

ఫామ్-32 ఈ ఏడు అంశాల పూర్తి వివరాలు, సమాచారం ఇవ్వాలంటూ రాష్ట్ర ఎన్నికల సంఘాని(ఎస్ఈసీ)కి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి వేర్వేరుగా రెండు (పులివెందుల, ఒంటిమిట్ట) వినతిపత్రాలు పంపించారు. వీలైనంత త్వరగా ఆ వివరాలు, పూర్తి సమాచారం ఇవ్వాలి" అని లేఖల్లో లేళ్ల అప్పిరెడ్డి విజ్ఞప్తి చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలు ప్రకటించిన నాటి నుంచి అధికార పక్షం చేసిన అరాచకాలు, వారికి వత్తాసు పలుకుతూ పోలీసులు వ్యవహరించిన తీరుపై వైఎస్సార్‌సీపీ ప్రత్యక్షంగానూ, లేఖల ద్వారానూ మొత్తం 35 పర్యాయాలు ఎస్ఈసీకి వినతిపత్రాలు అందజేసింది. ఫిర్యాదు చేసింది. ఎన్నికలకు వారం రోజుల ముందు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, పార్టీ నాయకుడు వేల్పుల రామలింగారెడ్డిపై హత్యాయత్నం జరిగింది. దానిపై ఆధారాలతో సహా ఎస్ఈసీకి వైయస్సార్‌సీపీ ఫిర్యాదు చేసింది. అయినా ఎస్ఈసీ పట్టించుకోలేదు. ఇక ఎన్నికల రోజున ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, తెల్లవారుజాము నుంచే అన్ని పోలింగ్ బూత్‌లు స్వాధీనం చేసుకున్న అధికార పక్షం నాయకులు, కార్యకర్తలు.. చివరకు ఏ పోలింగ్ బూత్‌లోకి వైఎస్సార్‌పీపీ ఏజెంట్లను అడుగు కూడా పెట్టనీయలేదు. వారి నుంచి ఏజెంట్ అధీకృత ఫామ్స్ లాగేసుకున్నారు. వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులెవ్వరూ ఓటు వేయకుండా ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. చివరకు పులివెందులలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి తుమ్మల హేమంతరెడ్డిని కూడా ఓటు వేయనీయలేదు. ఆయన్ను ఇంట్లో నుంచి బయటకు కదలనీయలేదు. ప్రతిచోటా పోలీసు బలగాలను ఉపయోగించారు. యథేచ్ఛగా రిగ్గింగ్ చేసుకున్నారు. దీనిపై అప్పటికప్పుడు ఆధారాలతో సహా, ఎస్ఈసీకి వినతిపత్రం అందజేసినా, ఎలాంటి ప్రయోజనం లేకపోయింది. ఈ నేపథ్యంలో ఆ రెండు ఉప ఎన్నికల పూర్తి వివరాలు, సమాచారం, వీడియోలు ఇవ్వాలంటూ వైఎస్సార్‌సీపీ రెండు లేఖల ద్వారా ఎస్ఈసీకి విజ్ఞప్తి చేసింది.

## మళ్లీ భారీ వర్షాలు.. ప్రజలకు కీలక సూచనలు

-మొదటిపేజీ తరువాయి

ఉందని వివరించింది. సోమవారం అంటే ఆగస్టు 16.. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

## ఫలితాలొస్తున్నాయా...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయా? అంటే చెప్పలేని పరిస్థితి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుండటంతో ఆయనపై పెట్టుకున్న నమ్మకాలు మాత్రం నిజం కావడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికలకు ముందు ప్రచారంలో ఇచ్చిన హామీలలో చాలా వరకూ అమలు చేసినప్పటికీ అభివృద్ధి విషయంలో చంద్రబాబు ప్రభుత్వం వెనకబడి ఉందన్న విషయం చెప్పక తప్పదు. ఇప్పటికీ చంద్రబాబు నాయుడు పద్దెనిమిది గంటలు పనిచేస్తున్నారు. అయినా రాష్ట్ర విభజన తర్వాత ఆయన వేస్తున్న అడుగులు ముందుకు పడటం లేదు. దానికి కారణం విడిపోయిన రాష్ట్రం కావచ్చు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్ ను అభివృద్ధి చేయడానికి చంద్రబాబు నాయుడు పెద్దగా కష్టపడాల్సిన పనిలేకపోయింది. అందుకు వాతావరణ పరిస్థితులతో పాటు పారిశ్రామికంగా, వైద్య పరంగా అభివృద్ధి చెందిన నగరం హైదరాబాద్ కావడంతో పాటు నిజాం కాలం నుంచే హైదరాబాద్ ప్రత్యేకతను సంతరించుకోవడంతో చంద్రబాబు నాయుడు ఆలోచనలు, కార్యాచరణ కొంత ముందడుగు పడ్డాయి. హైదరాబాద్ లో పెద్ద కష్టం లేకుండా చంద్రబాబు నాయుడు సైబరాబాద్ ను నిర్మాణం చేశానని ఇప్పటికీ చెప్పుకుంటున్నారంటే అందుకు స్థల మహత్యం కూడా కారణమని చెప్పక తప్పదు. హైదరాబాద్ గత నలభై ఏళ్ల నుంచి పాలకులు ఎవరున్నా డెవలెప్ మెంట్ మాత్రం ఆగలేదు... ఇక అమరావతికి వచ్చే సరికి పూర్తి భిన్నమైన పరిస్థితి. సరైన రాజధాని లేదు. రాజధాని నిర్మాణం ఇంకా మొదలు కాలేదనే చెప్పాలి. గత ప్రభుత్వం మూడు రాజధానుల నిర్మాణం ప్రతిపాదన ముందుకు తేవడంతో గత పదేళ్ల నుంచి రాజధాని నిర్మాణం సాగడం లేదు. ఇప్పుడిప్పుడే పనులు మొదలవుతున్నాయి. రాజధాని నిర్మాణంలో మొదటి దశ పనులు పూర్తి కావాలంటే దాదాపు మూడేళ్లకు పైగానే సమయం పడుతుంది. ఇప్పటికే ఒక ఏడాది గడిచిపోయింది. మరో మూడేళ్లలో వరుణుడు, ప్రకృతి అనుకూలిస్తే పనులు సజావుగా సాగుతాయి. లేకుంటే మరింత ఆలస్యమయ్యే అవకాశాలు లేకపోలేదు. అందుకే చంద్రబాబు నాయుడు అనుకున్న లక్ష్యానికి ఇంకా దూరంగానే ఉన్నారని చెప్పాలి.

## అంత అన్నారు... ఇంత అన్నారే...

**కడప :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ కడప జిల్లాలో క్యాంప్ కార్యాలయం పెడతానని దాదాపు కొన్ని నెలలు గడుస్తుంది. అయితే ఇప్పటి వరకూ కడప జిల్లాలో క్యాంప్ కార్యాలయం పెట్టింది లేదు. ఆయన వెళ్లింది లేదు. ఈ ఏడాది జనవరిలో ఆయన కడపలో పర్యటించిన సందర్భంగా చేసిన ప్రకటన ప్రకటనకే పరిమితమయినట్లుగా కనపడుతుంది. దాదాపు తొమ్మిది నెలలు గడుస్తున్నా కడపలో క్యాంప్ కార్యాలయం పెట్టలేదు. పవన్ కల్యాణ్ ఆ ఊసే మర్చిపోయినట్లుంది. తాను ప్రజల్లోకి వెళ్లి బహిరంగంగా చేసిన ప్రకటనను కూడా పట్టించుకోకపోవడం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమయింది. కడప ప్రాంతంలో పర్యటించినప్పుడు ఉండే జోష్ తర్వాత పవన్ కల్యాణ్ లో ఎందుకు కనిపించడం లేదన్న ప్రశ్నకు మాత్రం జవాబు లేదు.మాటకు కట్టుబడి ఉండేలా... అన్నమయ్య జిల్లాలోని గాలివీడు తహశీల్దారును పరామర్శించడానికి కడప వెళ్లిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఊరమాస్ వార్నింగ్ ఇచ్చారు. అయితే తర్వాత మాత్రం ఆ మాస్ వార్నింగ్ ను కడప సరిహద్దుల్లోనే వదిలేసినట్లుందని సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పవన్ కల్యాణ్ ఏదైనా ఆ సమయంలో చెప్పిన మాటకు కట్టుబడి ఉండరని, అక్కడ పరిస్థితులను బట్టి తన మనసులో తోచిన విషయాన్ని ఆవేశంగా బయటకు చెబుతారని, అంతే తప్ప ఆచరణ సాధ్యం కాని విషయాలను కూడా చెప్పి జనం ముందు నవ్వుల పాలు అవుతున్నారని జనసైనికులే అంటున్నారు. అందుకే ఒక మాట చెప్పేముందు అన్నీ ఆలోచించుకుని చేయాల్సి ఉంటుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.గతంలోనూ పవన్ కల్యాణ్ చేసిన అనేక వ్యాఖ్యలు, హామీలను కూడా వైసీపీ సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. పవన్ కల్యాణ్ మాటలపై నమ్మకం కలగాలంటే కనీసం తాను చెప్పిన మాటలను అయినా నిజం చేయాలని, కనీసం కడపలో క్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేయడానికి ఉన్న అభ్యంతరాలేమిటి? అని జనసైనికులే ప్రశ్నిస్తున్నారు. అందుకే పవన్ కల్యాణ్ ఇకపై ఒక మాట మాట్లాడేటప్పుడు ఆచరణ సాధ్యమా? తన కున్న పరిధిలో అది వీలవుతుందా? అన్నది ఆలోచించుకోవాలంటున్నారు.

## సంపాదకీయం

# పారదర్శకతకు 'సుప్రీం' పట్టం

ప్రజాస్వామ్యంలో పారదర్శకతకు ప్రత్యామ్నాయం ఏమీ ఉండదని కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ)కి సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతోనైనా అర్థమై ఉండాలి. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ ఆ సంఘం ఆదరా బాదరాగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట ఓటర్ల జాబితా సవరణ మొదలెట్టింది. ఎందరు ఎన్ని అభ్యంతరాలు చెబుతున్నా బేఖాతరు చేసింది. అసలు ఈ సవరణ తీరే వేరు. ఇంటింటికీ వెళ్లి కొత్త ఓటర్లను నమోదు చేసుకోవటం, జాబితాలో అప్పటికే ఉన్నవారిని సరిపోల్చుకోవటం, చిరునామాలో లేనివారిని తొలగించటం సాగిపోయేది. కానీ ఇప్పుడు ఆఖరుసారి ఓటర్ల జాబితా పూర్తి స్థాయి సవరణ జరిగిన 2003 జనవరి 1ని ప్రాతిపదికగా తీసుకుని, ఆ తర్వాత జాబితాల్లోకి ఎక్కినవారిని ఈసీ సంశయ ఓటర్లుగా పరిగణిస్తోంది. వారినుంచి రకరకాల ధ్రువపత్రాలు అడుగుతోంది. ఇవన్నీ 1955 నాటి జాతీయ పౌరసత్వ చిట్టా (ఎన్ఆర్‌సీ)లో నిర్దేశించిన పత్రాలు. సారాంశంలో ఈ ఓటర్లంతా ముందుగా దేశ పౌరులమని నిరూపించుకోవాలి. తమ పుట్టుకకు సంబంధించిన ధ్రువీకరణ పత్రా లతోపాటు తల్లిదండ్రుల జనన ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి. ఆధార్, గతంలో ఈసీయే జారీచేసిన ఓటరు గుర్తింపు కార్డు కూడా పనికిరాదట. పనికొచ్చే పత్రాల్లో పాస్‌పోర్టు ఉంది. కానీ ఆ పాస్‌పోర్టు సాధించటానికి పౌరులు ఆధార్ కార్డే చూపుతారని ఈసీ మరిచింది. ఒకపక్కఆందోళనలు సాగుతుండగానే సాగిన ఈ 'సర్' ప్రక్రియ తర్వాత ప్రకటించిన ఓటర్ల జాబితా ముసాయిదాలో ఏకంగా 65 లక్షలమంది పేర్లు గల్లంతయ్యాయి. 22 లక్షలమంది మరణించారని తేలిందని, రెండు చోట్ల ఓటుహక్కున్నవారు 7 లక్షల మంది కాగా, వలసపోవటం వల్లనో, ఇతర కారణాల వల్లనో 35 లక్షలమంది జాడలేదని అంటున్నది. అలాంటివారి పేర్లు తొలగించామని చెబుతోంది. నోటీసులిచ్చి, వాదనలు విని తొలగించామంటోంది. నిరుడు జూలై నుంచి డిసెంబర్ వరకూ ఓటర్ల జాబితాలను సరిచూసి, అవసరమైన సవరణలు చేసి ఈ ఏడాది జనవరిలో ఈసీ తుది జాబితా ప్రకటించింది. అందులో 7.90 కోట్లమంది ఓటర్లుండగా, తాజా ముసాయిదాలో 7.24 కోట్లమంది పేర్లున్నాయి. ఈ ఆర్నెల్లలో 22 లక్షల మరణాలు, మరో 35 లక్షల మంది వలసలు లేదా ఆచూకీ లేకపోవటం మాయాజాలం అనిపించటం లేదా? పైగా ఈసారి కేవలం నెల్లాళ్ల వ్యవధిలో... అంటే జూన్ 24న మొదలై జూలై 25 వరకే ఈ ప్రక్రియ సాగింది. ఇంత తక్కువ వ్యవధిలో ఇన్ని కోట్లమంది అర్హతల్ని తేల్చిపారేయటం ఎలా సాధ్యమైందన్న సంశయాలు చాలామందికొచ్చాయి. ఈ విషయంలో నిందలు పడుతున్నా ఈసీ గంభీర వదనంతో 'మీ దగ్గర ఆధారాలున్నాయా?' అని ఎదురు ప్రశ్నించటం మరిన్ని సంశయాలకు దారి తీసింది. ఇది ఈసీకీ, ఆరోపణలు చేస్తున్న నేతలకూ మధ్య పంచాయతీ కాదు. ఆ ఆరోపణలు అవాస్తమని రుజువు చేస్తే ఈసీ విశ్వసనీయతే పెరుగుతుంది. లేనట్టయితే విపక్షాలు చేసే 'ఓట్ చోరీ' ఆరోపణను జనం నమ్ముతారు. సుప్రీంకోర్టు గురువారం చెప్పింది కూడా ఇదే! తొలగించినవారి పేర్ల ఎదురుగా కారణమేమిటో పేర్కొంటూ జాబితా విడుదల చేయాలనీ, పేరు లేదా ఓటర్ క్రమ సంఖ్య టైప్ చేయగానే వివరాలు కనబడేలా ఆ జాబితా ఉండాలనీ ధర్మాసనం ఆదేశించింది. నిజానికి 'ఓట్ చోరీ' ఆరోపణ రాకముందు అలాంటి సదుపాయం ఉంది. అటు తర్వాత మాయమైందంటే ఏమనుకోవాలి? ఈ వివరాలతో పార్టీలకు జాబితా అందించామన్న ఈసీ వాదనలో పస లేదు. ఓటుహక్కు కోల్పోయినవారు కారణం తెలుసుకోవటానికి పార్టీల చుట్టూ తిరగాలా? జాబితా వెల్లడైతే ఓటర్ల గోప్యత హక్కుకు విఘాతం కలుగుతుందన్న సాకు అర్థరహితం. చనిపోయినవారి, ఆచూకీ లేనివారి హక్కులకై ఈసీకి ఎందుకంత తాపత్రయం? 'సర్' వల్ల ఎలాంటి పర్యవసానాలుంటాయో ఆ సంస్థకు అర్థమైనట్టు లేదు. బిహార్‌లోని 40 లోక్‌సభ స్థానాల్లో ఒక మీడియా సంస్థ తాజా ముసాయిదా ఆధారంగా విశ్లేషించగా దిగ్భ్రాంతి కరమైన అంశాలు వెల్లడయ్యాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 24 చోట్ల నెగ్గినవారి మెజారిటీ కన్నా ఇప్పుడు తొలగించిన ఓటర్ల సంఖ్య అధికం! ఉదాహరణకు బెగుసరాయ్‌లో విజేత మెజారిటీ 81,480. కానీ అక్కడ తొలగించిన ఓటర్లు 1,23,178 మంది. షోహర్ స్థానంలో తొలగించిన వారు 1,09,723 అయితే, ఆ ఎన్నికల్లో విజేత మెజారిటీ 29,143! ఏ ఎన్నికల్లోనైనా అధిక ధరలు, నిరుద్యోగం వంటివి చర్చకొస్తాయి. ఈసీ నిర్వాకంతో రాగల బిహార్ ఎన్నికల్లో ఓటర్ల జాబితా తిరకాసే ప్రధాన అంశం కాబోతోంది. ఇది ఎన్డీయే కూటమికి మంచి పరిణామమైతే కాదు. ఓటర్ల జాబితాలో పేరు తొలగించటమంటే పోటీ చేయటానికిగల హక్కును నిరాకరించటం కూడా. ఇది బిహార్‌తో ఆగదు. ఎన్నికలు జరగనున్న కేరళ, పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళ నాడులకు కూడా విస్తరిస్తుంది. ఇంత అస్తవ్యస్తంగా, ఇంత గోప్యంగా ఉండే ప్రక్రియ ద్వారా ఇంతకూ ఈసీ సాధించదల్చుకున్నదేమిటి?

# సంబురాలు చేసుకోండి, కానీ..!



2025 ఆగస్టు 14న స్టాండర్డ్ అండ్ పూ్యర్ (ఎస్ అండ్ పీ) గ్లోబల్ రేటింగ్స్ భారత సార్వభౌమాధికార క్రెడిట్ రేటింగ్‌ను 'బీబీబీ (మైనస్)' నుంచి 'బీబీబీ'కి పెంచింది. తద్వారా 18 ఏండ్ల సుదీర్ఘ కాలం తర్వాత ఇన్వెస్ట్‌మెంట్ గ్రేడ్‌లో అత్యల్ప స్థాయిలో ఉన్న రేటింగ్‌కు ముగింపు పలికినట్టు అయ్యింది. చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఈ రేటింగ్ సవరణ ఆర్థిక రంగంతోపాటు పాలకులకు ఆనందాన్ని కలిగించింది. అధికార పార్టీ నేతలు, మద్దతుదారులు ఈ అప్‌గ్రేడ్‌ను దేశ ఆర్థిక స్థిరత్వానికి నిదర్శనమని పేర్కొంటున్నారు. కానీ, అనుమానాస్పదమైన అంకెలు, సందేహాస్పదమైన డేటా, నెరవేరని సామాజిక-ఆర్థిక వాగ్దానాల నీడలో భారత ఆర్థిక వ్యవస్థలో మార్పులను గత కొన్నేండ్లుగా గమనిస్తున్న నాలాంటి ఫైనాన్షియల్ జర్నలిస్టు, కార్పొరేట్ న్యాయవాదికి రేటింగ్ అప్‌గ్రేడ్‌పై ఆచితూచి స్పందించాల్సిన సందర్భం ఇది. భారత క్రెడిట్ రేటింగ్ అప్‌గ్రేడ్ అవ్వడం కేవలం ఒక సంకేతం కాదు. గ్లోబల్ ఇన్వెస్టర్లు, రుణదాతల్లో భారత పబ్లిక్ ఫైనాన్స్, క్రెడిట్ విశ్వసనీయత గణనీయంగా మెరుగుపడిందనడానికి నిదర్శనం. భారత కంపెనీలు ఇప్పుడు గ్లోబల్ మార్కెట్‌లో చౌకగా నిధులను పొందవచ్చు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) పెరిగే అవకాశం ఉంది. రూపాయి, సావరిన్ బాండ్ల విశ్వసనీయతను సంతరించుకుంటాయి. విదేశీ రుణ ఖర్చులు తగ్గుతాయి. మన ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలను విధించడంతో భారత్ వాణిజ్య రంగంలో సవాళ్లను ప్రస్తుతం ఎదుర్కొంటున్నది. ఈ నేపథ్యంలో బలమైన క్రెడిట్ రేటింగ్ ఉండటం ఎంతో కీలకం. ఎస్ అండ్ పీ తాజా రేటింగ్ అనేది బలమైన స్థూల ఆర్థిక మౌలిక అంశాలు, మెరుగైన ద్రవ్య విశ్వసనీయత, స్థిరమైన ఆర్థిక ఏకీకరణలపై ఆధారపడింది. భారత రుణ-జీడీపీ నిష్పత్తి ప్రస్తుతమున్న 83 శాతం నుంచి 2029 ఆర్థిక సంవత్సరం నాటికి 78 శాతానికి తగ్గుతుందని ఈ ఏజెన్సీ అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం మాత్రం వచ్చే మూడేండ్ల సగటు జీడీపీ వృద్ధిరేటు 6.8 శాతం ఉండవచ్చని భావిస్తున్నది. కరోనా మహమ్మారి తర్వాత పునరుద్ధరణ, మౌలిక సదుపాయాలపై పెట్టుబడులతో ఈ వృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వం చెప్తున్నది. అయితే, ఈ వెలుగుజిలుగుల శీర్షికల నడుమ భారత ఆర్థిక పథం సంక్లిష్టంగా ఉన్నదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. 2014 నుంచి భారత ఆర్థిక వ్యవస్థలో మెరుగుదల కనిపిస్తున్నప్పటికీ, బీజేపీ పాలనలో అధికారిక డేటా రిపోర్టింగ్, విధాన ఫలితాలపై మొదటినుంచీ వివాదాలున్నాయి. స్వతంత్ర పరిశీలకులు, ఆర్థిక నిపుణులు డేటా సమగ్రతను ప్రశ్నిస్తూనే ఉన్నారు. ముఖ్యంగా భారత ఆర్థిక శాఖ మాజీ సలహాదారు అర్వింద్ సుబ్రమణియన్ అనేక ఆరోపణలు చేశారు. 2012 తర్వాత జీడీపీ వృద్ధి గణాంక విధానంలో సర్దుబాట్ల వల్ల 2-2.5 శాతం అధికంగా అంచనా వేశారని ఆయన అంటున్నారు. జీడీపీ సగటు వృద్ధిరేటు 7 శాతమని అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. కానీ, ఇతర అంచనాలు మాత్రం అది 5 శాతం ఉండొచ్చని సూచిస్తున్నాయి. ఇది విధానాలు, రాజకీయాలపై పర్యవసానాలను కలిగి ఉంటుంది. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని ప్రధాని మోదీ పదే పదే చెప్పే వాగ్దానం నేరవేరలేదు. లీక్ అయిన 2017-18 నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్ఎస్‌వో) నివేదిక ప్రకారం దేశంలో నిరుద్యోగిత రేటు 6.1 శాతం. ఇది గత 45 ఏండ్లలో అత్యధికం. ఈ నివేదిక విడుదలను ఆలస్యం చేస్తూ, పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్)ను హైలైట్ చేయాలని ప్రభుత్వం చూసింది. కానీ, అర్బన్, యువతలో నిరుద్యోగంపై అంచనాలను చాలా తక్కువ చేసి చూపడం కొనసాగుతున్నదని విమర్శకులు అంటున్నారు. 2011-12 నుంచి 2018 మధ్యకాలంలో 1.5 కోట్ల మంది ఉద్యోగాలు కోల్పోయారు. నిరంతరం ఉద్యోగాల సృష్టి కోసం అత్యధిక డిమాండ్ ఉండే, అధిక జనాభా ఉన్న ఈ దేశంలో ఇది పెద్ద ఎదురుదెబ్బ. దేశంలో తయారీ రంగంలోని పరిశ్రమలను ప్రోత్సహించడానికి, ఎగుమతులను పెంచడానికి ఉద్దేశించిన ప్రత్యేక కార్యక్రమం 'మేక్ ఇన్ ఇండియా'. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినప్పటికీ, 2014లో జీడీపీలో 15 శాతం ఉన్న తయారీరంగం వాటా 2022 నాటికి 13 శాతానికి పడిపోయింది. అదే సమయంలో దీర్ఘకాల ఉద్యోగాల సృష్టి లేదా ఎగుమతుల్లో పురోగతి సాధించినట్టు స్పష్టమైన ఆధారాలు లేవు. అందుకు బదులుగా సేవల రంగం, అనధికారిక ఆర్థిక వ్యవస్థ ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఇటీవలి సంక్షోభ సమయంలో ఈ బలహీనత బయటపడింది. దేశంలో పేదరికం 5 శాతానికి తగ్గిందని నీతిఆయోగ్ చెప్తున్నది. కానీ, వరల్డ్ బ్యాంక్, ఆక్స్‌ఫామ్ వంటి స్వతంత్ర సంస్థల అంచనాలు భిన్నంగా ఉన్నాయి. భారత్‌లో పేదరికం 1215 శాతానికి దగ్గరగా ఉండవచ్చని వరల్డ్ బ్యాంక్ అంచనా వేసింది. అయితే ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం.. భారతదేశంలోని అత్యంత ధనవంతులైన 1 శాతం మంది వద్ద జాతీయ సంపదలో 40 శాతం పోగుబడింది. ఇది 2014లో ఉన్న 22 శాతంతో పోలిస్తే చాలా ఎక్కువ. అసమానతలో గణనీయమైన పెరుగుదలను ఇది సూచిస్తున్నది. ప్రభుత్వం వాగ్దానం చేసినట్టుగా సంపద పెరుగుదల ఫలితాలు సామాన్యులకు చేరలేదు. భారత వృద్ధి దృశ్యం నుంచి అనేక వర్గాలు మినహాయించబడ్డాయి. ఎస్ అండ్ పీ రేటింగ్ అప్‌గ్రేడ్ అనేది భారత ఆర్థిక క్రమశిక్షణ, లోటు నియంత్రణ, ద్రవ్య విజ్ఞతపై ఆధారపడి ఉంది. మహమ్మారి అనంతరం ఉద్దీపనల వల్ల ఆర్థిక లోటు 2020-21లో ఉన్న 9.3 శాతం నుంచి 202526 నాటికి 4.4 శాతానికి తగ్గుతుందని అంచనా వేయబడింది. ద్రవ్య లోటు తగ్గింపు కోసం ప్రభుత్వం సులభమైన, సరళమైన విధానాన్ని ఎంచుకున్నది. మూలధన వ్యయాన్ని 201415లో 1.6 శాతం నుంచి 202526లో 3 శాతానికిపైగా పెంచింది. అదే సమయంలో సంక్షేమం, మౌలిక రంగంలో వయాన్ని బలోపేతం చేస్తున్నది. అయితే, శీర్షికల్లో మాత్రమే కనిపించే పురోగతి ఈ అంకెల గారడీని దాచిపెడుతుందని పరిశీలకులు విమర్శిస్తున్నారు. బడ్జెట్ వెలుపల రుణాలు, బడ్జెట్ పరిధికి మించిన సబ్సిడీలు, నామమాత్రపు జీడీపీ అంచనాలు.. వాస్తవ రుణాలు, లోటు స్థాయిలను మరుగునపరిచాయని చెప్పవచ్చు. 202425 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ఆదాయం 9.4 శాతం పెరిగినప్పటికీ, అందుకు తగ్గట్టుగా వసూళ్లు మాత్రం లక్ష్యాలను చేరుకోలేదు. దేశ స్థూల ప్రభుత్వ రుణాలు 2020లో జీడీపీలో 88 శాతం ఉండగా, ఇప్పుడు 82 శాతానికి తగ్గాయి. అయినప్పటికీ ఆందోళనకరమైన పరిస్థితి అని చెప్పక తప్పదు. ముఖ్యంగా సంక్షేమం, మౌలిక వసతుల విస్తరణ కోసం దేశీయ రుణాలపైనే ప్రభుత్వం ఎక్కువగా ఆధారపడుతున్నది. వడ్డీ వ్యయాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. ఆదాయం-జీడీపీ నిష్పత్తి అత్యల్పంగా ఉండటం భారతదేశం భవిష్యత్తులో ఆర్థికపరమైన ప్రమాదాలకు గురిచేస్తుంది. ప్రభుత్వ రంగంలో పెట్టుబడుల ఉపసంహరణ, డిజిటలైజేషన్, లేబర్ కోడ్‌లు వంటి సంస్కరణ ప్రయత్నాలు జరిగాయి. కానీ, నెమ్మదిగా అమలు చేయడం, బ్యూరోక్రాటిక్ ప్రతిబంధకాలు, మారుతున్న రాజకీయ పరిస్థితుల వల్ల కొన్నిసార్లు అడ్డంకులు ఎదురయ్యాయి. వృద్ధిని క్రమశిక్షణతో సమతుల్యం చేస్తూ ఆర్థిక బలోపేతానికి భారతదేశం కట్టుబడి ఉందని 2025-26 బడ్జెట్ స్పష్టం చేసింది. అయితే, దీన్ని కొనసాగించేందుకు ఆదాయ స్థాయిలు, ఉత్పాదకత వేగంగా వృద్ధి చెందాలి. అదే సమయంలో మూలధన వ్యయం గణనీయంగా పెరగాలి. ఎస్ అండ్ పీ చూపించిన నమ్మకానికి విధానంలో స్థిరత్వం, మౌలిక రంగంలో పెట్టుబడులే ఆధారం. కానీ, ఈ అభివృద్ధి ఫలితాలు అన్ని వర్గాలకు కాకుండా, కొన్ని వర్గాలకే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉందని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2014 నుంచి బీజేపీ అధికారంపై పూర్తి పట్టు సాధించడంతో ఆర్థిక నిర్వహణలో కేంద్రీకృత విధానం ఏర్పడింది. కానీ, దీని వల్ల డేటా స్వతంత్రత క్షీణిస్తుందని విపక్ష నేతలు, ఆర్థికవేత్తలు, మాజీ బ్యూరోక్రాట్లు సహా విమర్శకులు హెచ్చరిస్తున్నారు. ఎన్నికల ముందు తమకు ప్రతికూలంగా ఉన్న సూచీలను అణచివేయడం వంటి చర్యలు నేషనల్ స్టాటిస్టికల్ కమిషన్‌లో రాజీనామాలకు దారితీసింది. అంతేకాదు, రాజకీయ లబ్ధి కోసం గణాంకాల మాయాజాలం పావుగా మారుతున్నదనే భయాందోళనలు వ్యక్తమయ్యాయి. పారదర్శకత ఒక వివాదాస్పద అంశంగా మారింది. విశ్వసనీయ ఆర్థిక నిర్వహణ అంటే గణాంక సంస్థలను బలోపేతం చేయడం, స్పష్టమైన పద్ధతులు, స్వతంత్ర ఆడిట్‌లు, నిజాయితీతో కూడిన రిపోర్టింగ్ ఉండేలా చూడటం. డేటా సమగ్రతపై నెలకొన్న వివాదాలు ఎస్ అండ్ పీ చూపిన విశ్వాసంపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తున్నాయి. అంకెలు స్వయం ప్రేరేపిత అంచనాలను కాదు, వాస్తవ పురోగతిని ప్రతిబింబించాలి. కార్పొరేట్ ఇండియా, ప్రపంచ ఇన్వెస్టర్లకు ఈ రేటింగ్ అప్‌గ్రేడ్ సులభసాధ్యత, తమకు పెట్టుబడి వ్యయాలను, ఎఫ్‌డీఐలపై ధీమాలను సమకూరుస్తుంది. 202425 ఆర్థిక సంవత్సరంలో తక్కువ మూలధన ఖర్చులు, 81 బిలియన్ డాలర్ల ఆశాజనక ఎఫ్‌డీఐ దీన్ని రుజువు చేస్తున్నది. అయితే, ఆర్థిక ఆరోగ్యం, చట్టపరమైన సంస్కరణలు, విధాన స్థిరత్వం, సంస్థాగత బలాలపై రాజీ ఎంతమాత్రం కుదరదు. 2024 ఎన్నికలలో బీజేపీ స్పష్టమైన మెజారిటీని కోల్పోవడంతో విధానపరమైన అనిశ్చితి నెలకొంది. చట్టపరమైన, ఆర్థిక సంస్కరణలను ఇది సంక్లిష్టం చేసింది. ఈ నేపథ్యంలో వ్యాపార వర్గాలు ప్రభుత్వ గణాంకాలపై మాత్రమే ఆధారపడకుండా, స్వతంత్ర శ్రామిక మార్కెట్ డేటా, ఆ రంగం పనితీరు సూచీలు, ప్రైవేట్ ఆడిట్లపై ఆధారపడాల్సిన అవసరం ఉంది. ఎస్ అండ్ పీ అప్‌గ్రేడ్ పెరుగుతున్న ప్రపంచ విశ్వాసానికి ఒక సూచిక. కానీ, ఇది లోతైన నిర్మాణాత్మక మార్పు లేదా సమగ్ర ఆర్థిక విజయాన్ని ధ్రువీకరించదు. బీజేపీ పాలనలో భారతదేశ అభివృద్ధి గాథ వైరుధ్యాలతో నిండి ఉన్నది. ఆకర్షణీయమైన వృద్ధి గణాంకాలు, నిరంతర నిరుద్యోగం, పెరుగుతున్న అసమానతలు, రాజీపడిన గణాంక నిర్వహణతో ఇది కూడి ఉన్నది. పురోగతి సాధించడం వాస్తవం. అదే సమయంలో సందేహాలు కూడా వాస్తవమే. భారతదేశం ఇప్పుడు పతాక శీర్షికల్లో కనిపించే విజయాల నుంచి గణనీయమైన సంస్కరణల వైపు కదలాలి. అంటే డేటాలో సమగ్రతను పునరుద్ధరించడం, స్వతంత్ర సంస్థలను బలోపేతం చేయడం, పారదర్శక పద్ధతులను ప్రోత్సహించడం, అధికారిక గణాంకాలపై కఠినంగా ఆడిట్ చేయడం. అప్పుడే భారతదేశ వృద్ధి విస్తృతంగా, దీర్ఘకాలికంగా, నిజంగా, సమగ్రంగా ఉంటుంది. ప్రస్తుతానికి రేటింగ్ అప్‌గ్రేడ్ ఒక మైలురాయి మాత్రమే. ఫినిష్ లైన్ కానే కాదు. పాలకులు, ఇన్వెస్టర్లు, పౌరులు భారతదేశ పురోగతిపై సంబురాలు జరుపుకొంటే ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ, ఆశావాదంతో, శ్రద్ధతో, పారదర్శకతతో జవాబుదారీతనంపై అచంచలమైన నిష్ఠతో మాత్రమే విజయోత్సవాలు చేసుకోవాలి. అప్పుడు మాత్రమే భారతదేశ ఆర్థిక కథనం పూర్తిగా, అందర్నీ ఒప్పించేలా చెప్పబడుతుంది.

# మేల్కొనకపోతే ప్రజాస్వామ్యానికే ప్రమాదం!


'ఫాసిజం అనేది ఒక్క రాత్రిలో రాదు. మెల్లమెల్లగా దేశంలోకి చొచ్చుకువస్తుంది. వ్యవస్థలను క్రమంగా బలహీనపరుస్తుంది. ఆ తర్వాత ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా సమాధి చేస్తుంది..' జర్మనీలో నాజీ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని చాలా మంది చరిత్రకారులు, రచయితలు చేసిన వ్యాఖ్యలివి.. ప్రస్తుతం భారతదేశం అటువైపే ప్రయాణిస్తున్నదా? అనే తీవ్రమైన ఆందోళన ప్రజాస్వామ్యవాదులను కలచివేస్తున్నది. ఎన్నికల నిర్వహణలో ఎలక్షన్ కమిషన్ వ్యవహరిస్తున్న తీరును ఇటీవల రాహుల్ గాంధీ బయటపెట్టాక.. ఈ ఆందోళన మరింత పెరిగింది. ఇండియాలో కూడా అలాంటి సిద్ధాంతాలను అనుసరిస్తున్నారా అనే అనుమానం వ్యక్తమవుతున్నది. ఈ అనుమానం.. వాస్తవరూపం దాల్చే దారిలో అడుగులు పడక ముందే.. ప్రజలు, ముఖ్యంగా యువత మేల్కొనాల్సిన అవసరముంది. లేకుంటే ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడి.. ప్రజల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. దేశంలో ప్రస్తుతం జరుగుతున్న కొన్ని పరిణామాలు.. ఆనాటి జర్మనీలో నాజీల పాలనా లక్షణాలను గుర్తుకు తెస్తున్నాయని విమర్శకులు, మేధావులు, ఫ్రీలాన్స్ జర్నలిస్టు లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాజీ పాలనలో హిట్లర్ ఒక్కడినే దేశరక్షకుడిగా చిత్రీకరించారు. అప్పుడు జర్మనీలో జాతీయతను ఒక ఆయుధంగా మలిచి.. ప్రశ్నించే, విమర్శించే వారిని దేశద్రోహులుగా ముద్రవేసేవారు. ఇప్పుడు ఇండియాలోనూ భారత్ మాతాకీ జై వంటి నినాదాలను జాతీయతకు, తమ రాజకీయ ఎజెండాకు ఒక సాధనంగా మలుచుకుంటున్నారు. భారత్ లో విపక్ష పార్టీల నేతలు, వారి కుటుంబసభ్యులపై ఈడీ, సీబీఐ, ఐటీ వంటి ప్రభుత్వ సంస్థల ద్వారా వారిని బలహీనపర్చే కార్యక్రమం కొనసాగుతున్నది. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే నేతలు, మేధావులు, సామాజిక కార్యకర్తలపై దేశద్రోహం ముద్ర వేసి అనేక సంవత్సరాలుగా జైళ్లలో ఉంచుతున్నారు. మైనార్టీలైన ముస్లింలు, క్రైస్తవుల పట్ల వివక్ష పెరిగేలా కుట్రలు పన్ని అమలు చేస్తున్నారు. సీఏఏ, ఎన్ఆర్సీ వంటి చట్టాలు ఇందులో భాగమే అనే అభిప్రాయాలున్నాయి. గోరక్షకుల దాడులు, మతమార్పిడి ఆరోపణలతో దాడులు, మణిపూర్‌లో జాతి హింస వంటివి ఈ వివక్షను స్పష్టంగా సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాల్సిన ఎలక్షన్ కమిషన్ పై వస్తున్న తీవ్రమైన ఆరోపణలు ఇందుకు నిదర్శనం. అయితే ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసేలా ఈసీ సరైన జవాబు ఇవ్వకపోవడం ఈ అనుమానాలను మరింత బలోపేతం చేస్తున్నది. కొన్నేళ్లుగా వెలువడుతున్న తీర్పులను చూస్తే న్యాయవ్యవస్థపైనా ఒత్తిడి ఉన్నట్లు స్పష్టమవుతున్నది. అంతేకాకుండా గతంలో బీజేపీ ప్రతినిధిగా పని చేసిన ఒక నాయకురాలిని బాంబే హై కోర్టు జడ్జిగా ప్రతిపాదించడం కూడా ఇందులో భాగమేననే చర్చ జరుగుతున్నది. 'ఎలాంటి నేరం చేయకున్నా దేశంలోని అనేక మంది కవులు, రచయితలు, ప్రొఫెసర్లు, న్యాయవాదులు జైళ్లలో మగ్గుతున్నారు.. కానీ బహిరంగంగా మారణహోమానికి పిలుపునిచ్చేవారికి మాత్రం బెయిల్ దొరుకుతున్నది' అని అరుంధతి రాయ్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. విమర్శనాత్మక ఆలోచనలను అణచివేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. విమర్శలు చేసినందుకు జేఎన్ యూ వంటి వర్సిటీల్లో విద్యార్థులు, ప్రొఫెసర్లు దాడులకు గురైన సందర్భాలు ఉన్నాయి. ఇదీ జర్మనీలో నాజీల విధానాన్ని గుర్తుకు తెస్తున్నాయన్నారు. జోసెఫ్ గోబెల్స్ నాయకత్వంలోని ప్రచార మంత్రిత్వ శాఖ జర్మనీలో మీడియాను పూర్తిగా నియంత్రించింది. ఇప్పుడు భారతదేశంలో మీడియా స్వేచ్ఛ క్రమంగా క్షీణిస్తున్నదని రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ వంటి సంస్థలు గుర్తించాయి, 2025 వరల్డ్ ఫ్రీడమ్ ఇండెక్స్ ప్రకారం 180 దేశాల్లో మీడియా స్వేచ్ఛలో ఇండియా 151వ స్థానంలో ఉన్నది. అంతేకాకుండా ప్రతిసంవత్సరం వివిధ కారణాలతో వందలాది మంది జర్నలిస్టులను అరెస్ట్ చేస్తున్నారు. జర్నలిస్టుల హత్యలు సైతం జరుగుతున్నాయి. నాజీల పాలనలో మీడియా అంతా ప్రభుత్వ అనుకూల వార్తలను మాత్రమే ప్రసారం చేసేది. భారత్ లోనూ ప్రస్తుతం మీడియా ప్రభుత్వ వ్యతిరేక వార్తలకు చోటివ్వకుండా ప్రభుత్వ భజననే చేస్తున్నది. భారతదేశ ప్రధాన ప్రతిపక్ష నేత లేవనెత్తిన సందేహాలను దేశవ్యాప్తంగా అనేక పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా కవర్ చేయకపోవడం, అప్రధాన వార్తగా ప్రచురించడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నది. ఇంటర్నెట్ షట్ డౌన్ లు, సోషల్ మీడియా కంటెంట్ ను బ్లాక్ చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. ప్రస్తుతం దేశపాలకులు అనుసరిస్తున్న విధానాలు ప్రజల్లో ఒకరకమైన అనుమానం, భయాన్ని సృష్టిస్తున్నాయి. చరిత్ర చెప్పిన పాఠాల నుంచి ప్రజలు ఇప్పటికైనా నేర్చుకోవాలి. అందరూ ఏకమవ్వాలి. భారతదేశం ఫాసిజం వైపు జారకుండా కాపాడుకోవాలి. ప్రజాస్వామ్య పరిరక్షణకు ముందుకు కదలాలి.

# ఘనంగా జిల్లా టిడిపి విభిన్న ప్రతిభవంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర పుట్టిన రోజు వేడుకలు




**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కాకినాడ జిల్లా టిడిపి విభిన్న ప్రతిభ వంతుల అధ్యక్షులు మండపాక అప్పన్నదొర పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా శనివారం ఘనంగా నిర్వహించారు. జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబు ఆధ్వర్యం లో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి టీటీడీ బోర్డు మెంబర్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా పాల్గొని కేకును కట్ చేసి వినిపించారు.నెహ్రూ గారి ఆశీర్వాదాలు అప్పన్న హాజరై ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దొర పొందాడు. ఈ సందర్భంగా అప్పన్న దొర మాట్లాడుతూ చిన్న కార్యకర్త నుంచి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గా, కాకినాడ జిల్లా విభిన్న ప్రతిభవంతుల అధ్యక్షులుగా నన్ను నియమించిన తన ఆరాధ్య దైవం జ్యోతుల నెహ్రూ గారికి, యువనేత, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ జ్యోతు నవీన్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. యువ కార్యకర్తలకు మార్గదర్శినిగా నిలిచిన మండల అధ్యక్షులు జీను మణిబాబుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ డైరెక్టర్ మారిశెట్టి భద్రం, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, నియోజవర్గ యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులువేములకొండ జోగారావు, మండల యువత అధ్యక్షులు రాయి సాయి, నియోజవర్గ యువత ఉపాధ్యక్షులు బద్ది సురేష్, దాపర్తి సీతారామయ్య, తాళ్లూరు సర్పంచ్ ఎస్ వీరబాబు, కొండ్రోతు శ్రీను, తూము కుమార్, కుర్ల చిన్నబాబు, కొత్త ప్రసాద్, కాళ్ల వెంకటేష్, కోడూరి రమేష్, గొల్లపల్లి శ్రీదేవి, షేక్ వల్లి, య ర్రంశెట్టి మణికంత, దార బల్ల గోవిందు, సద్గురు మూర్తి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా కాకినాడ టౌన్ లో ముత్తా గోడౌన్స్ ఆవరణలో జరిగిన మాజీమంత్రి ముత్తా




**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** గోపాలకృష్ణ గారి మనవడు మరియు ముత్తా శశిధర్ గారి అబ్బాయి వశిష్ట్ వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి మంత్రి కందుల దుర్గేష్, పిఠాపురం ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ గారితో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో ఏపీ పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్ తోట సుదీర్, తుమ్మలపల్లి చందు, మాదారపు వీరబాబు, కాయల మణికంత, పాలెం బాబీ, గంధం శ్రీను,రేవూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు

# మలబార్ గోల్డ్ లో "వ్యానా కలెక్షన్" ఆవిష్కరణ

**ఆధునిక మహిళల కోసం అధ్బుత రత్నాభరణాలు**




**సిద్ధవటం ఆగష్టు 16:- ప్రజా జ్యోతి న్యూస్** సామాజిక బాధ్యత కల్గిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కోటిరెడ్డి సర్కిల్ స్టోర్ లో శనివారం వ్యానా కలెక్షన్ ఆవిష్కరణ జరిగింది.మలబార్ గోల్డ్ విలువైన ఖాతాదారుల కుమార్తెలు అధ్బుతమైన వజ్రాభరణాలు ధరించి సందడి చేశారు.ఈ సందర్భంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ స్టోర్ హెడ్ లేసన్ సత్యన్ మా విలువైన కస్టమర్ల కుమార్తెలు వజ్రాభరణాల సేకరణ ,ప్రదర్శన లో పాల్గొనడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు.ప్రతి మహిళ ప్రత్యేకత ను చాటేలా జెమ్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్ ఉంటుందని చెప్పారు.సొగసైన కలెక్షన్ లతో పాటు అధ్బుతమైన రత్నాలు,అన్ కట్ వజ్రాలతో కూడిన సాంప్రదాయ ఆభరణాలు లభిస్తాయని తెలిపారు.అన్ని ఆభరణాల తరుగు ఛార్జీలపై 25 శాతం వరకు తగ్గింపు ఉంటుందన్నారు.ఈ ప్రత్యేక ఆఫర్ సెప్టెంబర్ 7 వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు.ఆధునిక మహిళలకు సరైన ఆభరణాలు ఉన్నాయని, మలబార్ స్టోర్ ను సందర్శించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ స్టోర్ మార్కెటింగ్ డిప్యూటీ మేనేజర్ ఇషాక్ బాషా, స్టోర్ మేనేజర్ నరేంద్ర కుమార్, కడప మేనేజ్‌మెంట్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు

# క్వారీ కార్మికుల భద్రత సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలి




**సిఐటియు నాయకులు ఎం.రవిచంద్ర**

**ప్రజా జ్యోతి పత్తికొండ** క్వారీలో పనిచేసే కార్మికుల సంక్షేమం భద్రత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని కనీసం వారి భద్రత కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని శనివారం పట్టణంలోని కుమ్మరి వీధిలో ఉన్న మాజీ ఎమ్మెల్యే ఎర్రగుడి ఈశ్వర్ రెడ్డి భవనంలో క్వారీ కార్మికుల సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర పేర్కొన్నారు. ఈ సమావేశాని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్వారీ కార్మికుల కోసం భద్రతా నిబంధనలు పటిష్టంగా అమలు చేయాలని గనుల చట్టం, 1952 మరియు దాని క్రింద రూపొందించబడిన నియమ నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలని, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డిజిఎంఎస్) దీనిని పర్యవేక్షించాలని వారు డిమాండ్ చేశారు. క్వారీ కార్మికులకు సామాజిక భద్రత కోసం బీమా సౌకర్యం కల్పించాలని వయోపరిమితి 45 సంవత్సరాలకే పింఛన్ అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియ నాయకులు డి. గోపాల్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పెద్ద కాసిం, ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి రమేష్, వ్యవసాయ సంఘం జిల్లా నాయకులు సిద్దయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు. క్వారీ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక క్వారీ కార్మిక సంఘం నూతన అధ్యక్షులుగా రంగన్న, కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా రామారావు, ఉపాధ్యక్షులుగా గోపాల్, కోశాధికారిగా రంగనాథులను ఎన్నుకున్నారు,

## గ్రామ పంచాయతీలలో సమీత్వ సర్వే కార్యక్రమం



**సిద్ధవటం ఆగస్టు 16** కమలాపురం ఎల్లారెడ్డి పల్లె గ్రామ పంచాయతీ అప్పారావు పల్లిగ్రామంలో శనివారం పంచాయతీ కార్యదర్శి శివకుమార్. లక్ష్మీపతి. ఆధ్వర్యంలో సమిత్వ ఇళ్ల సర్వే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శి శివకుమార్ లక్ష్మీప తి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతోప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమిత్వ ఇళ్ల సర్వే కార్యక్రమాన్ని దిగ్విజంగా పూర్తి చేస్తున్నామని గ్రామాల్లోని ప్రజలను మౌలిక వసతుల గురించి అడిగి తెలుసు కుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధీర్. కిషోర్ కుమార్. మహిళా పోలీస్ సైలజ పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**సిద్ధవటం ఆగస్టు 16** సిద్దవటం మండలం టక్కోలు గ్రామం కాలనీలోని శనివారం మహిళలు, రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం పట్ల కృతజ్ఞతగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి మాట్లాడుతూ గతంలో కడప మాచుపల్లి బస్టాండ్ నుండి టక్కోలు, మచుపల్లి, సంటిగారిపల్లి, మూలపల్లి మీదుగా సిద్దవటం హెడ్‌క్వార్టర్స్‌కి బస్సు సౌకర్యం ఉండేదని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ మార్గంలో తిరిగి బస్సు సౌకర్యం కల్పిస్తే, ప్రతిరోజు పనిమీద సిద్దవటం వెళ్లే ప్రజలకు ముఖ్యంగా మహిళలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుందరమ్మ. హై స్కూల్ వైస్ చైర్మన్ కల్పన. వార్డ్ మెంబర్ శైలజ. శంకర్. రాముడు. ప్రసాద్ పాల్గొన్నారు

## సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**డాక్టర్ శివకుమార్**



**ఒంటిమిట్ట ఆగస్టు 16** కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముందస్తు చర్యలు తీసుకోవాలని మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివకుమార్ పేర్కొన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో పర్యటించి పరిసరాల శుభ్రత కార్యక్రమాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు నిల్వ ఉన్నచోట దోమలు పెరగడానికి అవకాశం ఉంటుందన్నారు గ్రామాల్లో ప్రజల ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి ముంగిట మురికి నీరు నిలువలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు ఈ సీజన్ వ్యాధులలో మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వ్యాపించే అవకాశం ఉందని ఈ వ్యాధులు ప్రబలడానికి కారణం దోమలు వ్యాప్తిచ్చిందడమేనని అన్నారు ప్రజలుకు దోమల వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




**ప్రజా జ్యోతిజిల్లా బ్యూరో సుబ్బు** కృష్ణాష్టమి సందర్భంగా పామిడి పట్టణంలో మండలంలో ఉన్నటువంటి విద్యార్థులు చిన్న పిల్లలు కృష్ణాష్టమి వేషధారణతో తల్లిదండ్రులు కన్నుల పండుగగా ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మదినం సందర్భంగా చిన్ని కృష్ణుని వేషధారణతో గతంలో కృష్ణుడు వేసిన వేషాలతో పిల్లలను అలంకరించడమే ప్రతి కుటుంబంలోనూ కృష్ణుని వేషధారణతో పిల్లలు బుడిబుడి నడకలతో చిరునవ్వులు నవ్విస్తూ సంబరాలు చేసుకున్నారు

## గల్లంతైన మృతదేహం వెలికితీత




**సిద్ధవటం ఆగస్టు 16 ప్రజా జ్యోతి న్యూస్** అట్లూర్ మండలం, లంకమల్లేశ్వర స్వామి టెంపుల్ ప్రక్కన ఉన్న పసుపుల గుండము నందు షేక్ అబిభుల్లా వయస్సు 32 సంవత్సరములు దురదృష్ట వశాత్తూ ఈత కొడుతూ మునిగిపోవడం జరిగినది. సమాచారం అందుకున్న వెంటనే బద్వేల్ అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్స్ సహాయముతో నీటి లో గల్లంతయిన మృతదేహాన్ని బయటకు తీసి భౌతికకాయాన్ని వారి బంధు మిత్రులకు అప్పగించడము జరిగినది. ఈ రిస్క్యూంగ్ లో పాల్గొన్న సిబ్బంది ఫైర్ ఆఫీసర్ చంద్రుడు అట్లూరు రామకృష్ణ సుధాకర్, చెన్నయ్య, మాబూరెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, పాములేటి నాయక్, రాజశేఖర్ పాల్గొనడం జరిగింది

# విలియం కేరి గారి 264 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు



ముఖ్య అతిదులు తెలుగుదేశం పార్టీ నేత కెవి సుబ్బారెడ్డి కార్పొరేటర్ పద్మలత రెడ్డి వీరి ఆధ్వర్యంలో





**(ప్రజా జ్యోతి న్యూస్) కర్నూలు ఆగస్టు.16** విలియం కేరి 264 జయంతి వేడుకలను కర్నూలు లో ఘనంగా నిర్వహించారు. నగరంలోని కిడ్స్ వరల్డ్ భవనంలో జీసస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఈవేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి విద్యా సంస్థల అధినేత తెలుగు దేశం పార్టీ నేత కేవి. సుబ్బారెడ్డి, కార్పొరేటర్ పద్మలత రెడ్డి, మన్సూర్ అలీఖాన్,బందెల రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విలియం కేరి గొప్పతనాన్ని ఆయన చేసిన సేవలను జీసస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రవికుమార్ వివరించారు. విలియం కేరిని గురించి కెవి సుబ్బారెడ్డి గారు కొన్ని సంభాషణలు చెప్పారు బైబిల్ అనువాదంలో, విద్యలో మరియు సామాజిక సంస్కరణలలో గొప్ప కృషి చేశారని కొనియాడారు. బైబిల్ మిషన్ ఏఓ బందెల రాజు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రవికుమార్ ను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధులు కెవి సుబ్బారెడ్డి గారిని కార్పొరేటర్ పద్మలత రెడ్డి గారిని పాస్టర్లను సన్మానించారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం భోజనం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో పాస్టర్ రాజేష్ క్రిష్టఫర్, సుధీర్ కుమార్, జాన్ విక్టర్ ప్రసాదరావు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# బాపట్లలో ఘనంగా ఏపీజీఈఏ ఆవిర్భావ దినోత్సవం

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పోరాటం



**బాపట్ల ఆగస్టు 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) ఆవిర్భావ దినోత్సవాన్ని బాపట్ల జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు కే. రోశయ్య, ప్రధాన కార్యదర్శి పసుమర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు అందరికీ ఆశ్రయం లాంటి సంఘం ఏపీజీఈఏ. దీనిని స్థాపించిన కె.ఆర్. సూర్యనారాయణరావు కి మనమందరం రుణపడి ఉంటాము అని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ, గత పిఆర్సి బకాయిలు, పెండింగ్‌లో ఉన్న డీఏలు, ఐఆర్ లను వెంటనే చెల్లించాలి. అలాగే ప్రస్తుత పిఆర్సి కమిటీని త్వరగా నియమించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుధాకరరావు, మహిళా నేత్రులు జ్యోతి, రమణమ్మ, నాయకులు సుబ్బారావు, బాపట్ల టౌన్ అధ్యక్షుడు జి. శివరామకృష్ణ, కార్యదర్శి షేక్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు. సభలో మాట్లాడిన ఇతర నేతలు ఉద్యోగుల సంక్షేమం కోసం ఏపీజీఈఏ ఎప్పటికీ అగ్రగామిగా ఉంటుందని, అన్ని సమస్యల పరిష్కారం కోసం కట్టుబడి పోరాడతామని స్పష్టం చేశారు. కార్యక్రమం అనంతరం సంఘ నేతలు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# దివ్యాంగుల పెన్షన్ పొందుటకు అనర్హులుగా పేర్కొన్న వారికి రీ-వెరిఫికేషన్ ఆప్షన్ ఇవ్వాలి.

రాష్ట్ర డిఈఎఫ్ గౌరవాధ్యక్షులు మల్లేల ఆల్ఫ్రెడ్ రాజు, అధ్యక్షులు బి సి నాగరాజు



**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు.16** కర్నూలు జిల్లా డిఈఎఫ్ కార్యాలయంలో రాష్ట్ర డిఈఎఫ్ అధ్యక్షులు బి సి నాగరాజు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర " దివ్యాంగుల సాధికారత ఫోరం"(డిఈఎఫ్) సమావేశంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న అర్హులైన దివ్యాంగులందరూ వారిని ఈ మధ్య కాలంలో జరిగిన మన దివ్యాంగుల మెడికల్ బోర్డు సదరం "రీ వెరిఫికేషన్" క్యాంపుల ద్వారా పెన్షన్లను పొందుటకు అనర్హులుగా పేర్కొని నోటీసులను జారీచేడంతో రాష్ట్ర డిఈఎఫ్ గౌరవాధ్యక్షులు మల్లేల ఆల్ఫ్రెడ్ రాజు గారిని, అధ్యక్షులు బి సి నాగరాజు గారిని కలవడం జరిగింది, తదనంతరం వారు పత్రికా ముఖంగా మాట్లాడుతూ ఈ సదరం "రీ వెరిఫికేషన్" క్యాంపుల ద్వారా చాలా మంది ఫేక్ దివ్యాంగులను గుర్తించి వారి పెన్షన్లు తొలగించడం హర్షంచదగ్గ విషయం అయినప్పటికీ ఇదే రీ-వెరిఫికేషన్ ముసుగులో సంబంధిత వైద్యాధికారులు చాలా మంది అర్హులైన దివ్యాంగులను కూడా అనర్హులుగా పెన్షన్లు పొందుటకు పేర్కొనడం చాలా భాధకరమైన విషయం అని ఇది ప్రస్తుత ప్రజా పాలన ప్రభుత్వమైన ఎన్డీఏ కూటమికి మచ్చ అని తెలియజేశారు, కావున ఇప్పటికైనా సంబంధిత సీఎం చంద్రబాబు నాయుడు గారు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, మంత్రివర్యులు నారా లోకేష్ బాబు గారు తక్షణమే అనర్హులుగా పేర్కొన్న దివ్యాంగులకు తక్షణమే రీ-వెరిఫికేషన్ ఆప్షన్ ఇచ్చి మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి పెన్షన్లు పొందుటకై అవకాశం కల్పించాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున అన్ని జిల్లాల్లోని దివ్యాంగులందరిని ఏకం చేసి ఛలో అమరావతి కూడా సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన వికలాంగులందరూ పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ చేపట్టిన అర్బన్ ఎస్సైలు సత్యనారాయణ జయరామిరెడ్డి


**బద్వేల్ ఆగస్టు 16 (ప్రజా జ్యోతి న్యూస్)** శనివారం సాయంత్రం బద్వేల్ పట్టణంలోని పలు ప్రధాన రహదారులలో అర్బన్ ఎస్సైలు సత్యనారాయణ జయరామిరెడ్డి లు పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు వాహనాలకు సంబంధించిన పత్రాలు తమ దగ్గర ఉంచుకోవాలన్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి జరిమానా విధించామన్నారు. మద్యం సేవించి గాని మొబైల్ మాట్లాడుతూ గాని వాహనాలు నడపరాదన్నారు ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలన్నారు ప్రతి వాహనదారుడు రోడ్లపై ఎక్కడబడితే అక్కడ వాహనాలు నిలపరాదన్నారు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రజలు మరియు వాహనదారులు పోలీస్ వారికి సహకరించాలన్నారు.




ఈ తనిఖీలలో ఎస్సై లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకల

**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకుని గ్రామాల్లో ఆధ్యాత్మికత సంతరించుకుంది. భక్తులతో రాకతో ఆలయాలు కిటకిటలాడాయి. భజన సంకీర్తనలతో మారుమోగాయి ఏకాహ మహోత్సవం వైభవంగా జరిగింది. స్వామి వారిని భక్తులు దర్శించుకుని విశేష పూజలు జరిపారు. సింహాద్రి పురం గ్రామం కృష్ణా లయం వీధిలో గల కృష్ణుడు ఆలయంలో కందా మణిదీప్ సతీమణి సుధా దంపతుల చే విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కందా సత్యానందం సతీమణి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో




ఏర్పాటు చేశారు. భక్తులతో ఆలయం కిక్కిరిసింది. అనంతరం ప్రసాద వితరణ చేశారు



## సుదర్శన కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కృష్ణాష్టమి సందర్భంగా తెల్లవారుజామున 5 గంటల నుండి పోటెత్తిన భక్తజనం

ఆలయ అర్చకులు శంకరామంచి వెంకట్రామ శర్మ



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగష్టు 16** ఏలూరు జిల్లా పోలవరం మండలం పట్టిసం గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత సుదర్శన కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కృష్ణాష్టమి సందర్భంగా తెల్లవారుజామున 5 గంటల నుండి పోటెత్తిన భక్తజనం స్వామివారికి జరిగిన కంకర్యములు పంచామృత అభిషేకము సుగంధ ద్రవ్య స్వప్న అభిషేకము గంధాభిషేకము పుష్పాభిషేకము పంచ హారతులు స్వామివారికి ఇచ్చారు. అనంతరం స్వామివారి దివ్యదర్శనం భక్తులకు కల్పించారు. అనంతరం 11 గంటల నుండి స్వామివారి ఉచిత కల్యాణాలు అభిరామ్ ఆధ్వర్యంలో జరుపబడింది. అనంతరం 12 గంటలకి భక్తుల సహకారంతో అన్న సమారాధన తెలుపబడింది కావున భక్తులందరూ స్వామివారి దర్శించుకోవలసిందిగా కోరుచున్నాము ప్రతి శనివారం స్వామివారికి ఉచిత కల్యాణాలు జరుపడతాయని, ఆలయ అర్చకులు శంకరమంచి. వెంకట్రామశర్మ, తెలిపారు. కళ్యాణం చేయించుకునేవారు ఆలయ కమిటీ వారిని సంప్రదించలని ఆలయ అర్చకులు తెలిపారు.

## శీ క్షీరరామలింగేశ్వరా స్వామీని దర్శించు కున్న ఆర్ అండ్ బి ఇంజనీర్ ఇన్ చీఫ్ వివేకానంద రెడ్డి.



**పాలకొల్లు ఆగస్టు 16 ప్రజాజ్యోతి ప్రతినిధి :** పాలకొల్లు శ్రీక్షీరరామలింగేశ్వరా స్వామీవారిని దర్శించుకున్న,ఎంవిఆర్.వి వివేకానందరెడ్డి ఇంజనీర్ ఇన్ చీఫ్ ఆర్.అండ్ బీ రోడ్స్ విజయవాడ వారు శ్రీ స్వామి వారిని శనివారం ఉదయం 10.30 నిమషాలుకు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వికరించి ఆశీర్వాదం పొందారు.ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముచ్చర్ల శ్రీనివాసరావు శేషవాస్త్రంతో సత్కరించారు.ఆయన వెంట బి.వి.రమణ, డీఈఈ ఆర్.అండ్ బి, యస్ రాజశేఖర్,ఎఈ ,పీవీ.రామరాజు,డీ ఈఈ , ఆర్.అండ్ బీ, జి నారాయణ, సీనియర్ అసిస్టెంట్,అర్చకులు వీరబాబు,ఆలయ సూపరింటెండెంట్ పి .వాసు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పాలకొల్లు రానున్న మంత్రి వర్యులు నారా లోకేష్.

మంత్రివర్యులు రామానాయుడు కుమార్తె నిశ్చితార్థం వేడుకలకు హాజరు.



**పాలకొల్లు ప్రజాజ్యోతి. రిపోర్టర్ కొట్టి రామం. ఆగష్టు16.** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేడు పాలకొల్లు రానున్నారు. పాలకొల్లు శాసన సభ్యులు, రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ నిశ్చితార్థం వేడుకలు ఈనెల 17వ తేదీ ఆదివారం ఉదయం 7- 16 నిమిషాలకు పాలకొల్లు ఎస్ కన్వెన్షన్ లో జరగనుంది. మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ, పవన్ ల నిశ్చితార్థం వేడుకలలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో పాటు రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, పలువురు మంత్రులు, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొనున్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**బద్వేల్ ఆగస్టు 16 (ప్రజా జ్యోతి న్యూస్)** కృష్ణాష్టమి సందర్భంగా బద్వేల్ పట్టణంలో విద్యార్థులు చిన్న పిల్లలను శ్రీకృష్ణుడు వేషధారణతో తల్లిదండ్రులు అలంకరించారు కన్నుల పండుగగా ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మదినం సందర్భంగా చిన్ని కృష్ణుని వేషధారణతో గతంలో కృష్ణుడు వేసిన వేషాలతో పిల్లలను అలంకరించి ప్రతి కుటుంబంలోనూ కృష్ణుని వేషధారణతో పిల్లలు బుడిబుడి నడకలతో చిరునవ్వులు నవ్విస్తూ సంబరాలు చేసుకున్నామన్నారు



## క్రీడాకారునికి ఆర్థిక సహాయం



**బద్వేల్ ఆగస్టు 16 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణం లోని దూదేకుల వీధికి చెందిన క్రికెట్ ఆటగాడు మౌలాలి (రైలు) గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో పట్టణానికి చెందిన లెజెండ్ క్రికెట్ టీం తరఫున మౌలాలికి శనివారం ఆర్థిక సహాయం అందించారు. మౌలాలి హాస్పిటల్ ఖర్చుల కొరకు బద్వేల్ లోని క్రికెట్ క్రీడాకారులు తమ వంతు సహాయంగా కొంత నగదును అందించడం జరిగింది. ఈ మేరకు ఆయన ఆరోగ్యం బాగుపడి త్వరగా కోలుకుని ఆసుపత్రి నుంచి ఇంటికి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మౌలాలి మాట్లాడుతూ తనపై ప్రేమతో క్రీడాకారులు అందించిన సహాయానికి ఎల్లవేళలా తాను రుణపడి ఉంటానని తెలిపారు. తనకు సహాయం అందించిన ప్రతి ఒక్క క్రీడాకారునికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అనంతగిరి క్షేత్రంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా రుక్మిణిదేవి - శ్రీకృష్ణుల కళ్యాణ మహోత్సవం.





**బద్వేలు, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు పట్టణంలో ఉన్నటువంటి అనంతగిరి క్షేత్రం నందు శ్రీకృష్ణ గీతామందిరం వద్ద శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని తెల్లవారుజామునండి ఆలయ ధర్మకర్త యానకి పెంచలయ్య, ఉత్సవ కమిటీ అధ్యక్షులు బోవిళ్ల సుబ్బారెడ్డి, సెక్రటరీ బోవిల్ల నందగోపాల్ రెడ్డి, క్యాషియర్స్ చెన్ను పల్లె రమణారెడ్డి, గోనుగుంట వెంకటసుబ్బారెడ్డి, మరియు ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణునికి వివిధ రకాల ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు రుక్మిణీదేవి, శ్రీకృష్ణుల కళ్యాణ మహోత్సవం వేద పండితుల మధ్య కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని మౌనానంద స్వామి వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ స్వామివారి సన్నిధిలో వేకువ జాము నుండి సుప్రభాత సేవ, అభిషేకం, శాశ్విత సభ్యుల గోత్రనామాలతో అర్చనలు నిర్వహించారు. అనంతరం గణపతి హెూమం, శ్రీ సూక్తం,పురుష సూక్తం,రుద్ర హెూమం, నవగ్రహ హెూమం స్వామివారికి నిర్వహించారు. అనంతరం వేలాది మంది భక్తుల నడుమ రుక్మిణీదేవి - శ్రీకృష్ణుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా వేద పండితుల తో ఘనంగా నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉట్టి కార్యక్రమం అనంతరం భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. పారాయణం స్వామివారి ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహించినట్లు అర్చకులు పసుపుల నరహరి, పసుపుల విష్ణు, ప్రసాద్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త యానకి పెంచలయ్య రిటైర్డ్ సూపర్డెంట్ ఎస్ బి వి ఆర్ కాలేజ్, కమిటీ ప్రెసిడెంట్ బోవిల్ల సుబ్బారెడ్డి రిటైర్డ్ తెలుగు పండిట్, సెక్రటరీ బోవిల్లా నందగోపాల్ రెడ్డి,ట్రెజరీ క్యాషియర్ చెన్నుపల్లి రమణారెడ్డి గోనుగుంట వెంకట సుబ్బారెడ్డి, బేరం రామలక్ష్మారెడ్డి ధనమ్మ,బోవిల్ల సుబ్బారెడ్డి లక్ష్మీదేవి కుడమల చిన్నపరెడ్డి లక్ష్మీదేవి, బోవిల్ల సుబ్బారెడ్డి లక్ష్మీదేవి, భోగపత్తినదశరధ రామయ్య పూజారి, సుబ్బమ్మ, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, గంగసాని సాంబశివారెడ్డి మరియు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మండల టిడిపి కోశాధికారి దుర్గపు ప్రకాష్ కు ఆర్యవైశ్యుల ఘన సన్మానం




**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** తెలుగుదేశం పార్టీ కోశాధికారిగా జగ్గంపేట గ్రామానికి చెందిన 24 గంటలు మందుల షాపు అధినేత దుర్గపు ప్రకాష్ ను జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ కోశాధికారిగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ నియమించడంతో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్, జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల టిడిపి కోశాధికారిగా అవకాశం కల్పించిన జ్యోతుల నెహ్రూ, నవీన్ లకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని మండల టిడిపి అధ్యక్షులు జీను మణి బాబు, మారిశెట్టి భద్రం, ఎస్ వి ఎస్ అప్పలరాజు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు లతో కలిసి పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే 2029 ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీతో టిడిపిని అధికారం తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బోండా నూకబాబు, బోండా వీరసత్య, కంచర్ల శ్రీనివాసరావు, కొత్త శ్రీరామకృష్ణ, వి శ్రీరామ్మూర్తి, పి శంకర్, బొండాడ జగన్, మానేపల్లి రామానుజ, దుర్గపు ప్రకాష్, బోండా అయ్యప్ప, మాతంశెట్టి నారాయణ, కొత్త నాగ పండు, పొట్టి రాజేష్ జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం సభ్యులు, వాసవి క్లబ్, వనితా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# నక్క వేద వ్యాసశాస్త్రి దంపతులను సత్కరించిన స్నేహితులు.



**పెనుగొండ ఆగస్టు 16 ప్రజాజ్యోతి న్యూస్ :** పెనుగొండ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం( సొసైటీ) అధ్యక్షులుగా ఇటీవలే ప్రమాణస్వీకారం చేసిన నక్క వేదవ్యాసశాస్త్రి,వారి సతీమణి పెనుగొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ నక్క శ్యామల సోనీ దంపతులను వారి తోటి విద్యార్థులు( స్నేహితులు), నక్క వేదవ్యాస శాస్త్రి పుట్టినరోజు సందర్భంగా నక్క వేదవ్యాస శాస్త్రిని మర్యాదపూర్వకంగా కలిసి అలాగే అత్యున్నతమైన పదవి సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకుని పెనుగొండ జెడ్ ఎన్.వి.ఆర్ కాలేజీలో శనివారం ఘనంగా సన్మానించి సత్కరం చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.కాగా ఈ పూర్వపు విద్యార్థులందరూ పెనుగొండ సొసైటీ అధ్యక్షులు నక్క వేదవ్యాస శాస్త్రి తో కలిసి 1990 నుండి 1995 వరకు పశ్చిమగోదావరి జిల్లా, పెనుగొండ జెడ్ ఎన్వీఆర్ కళాశాలలో విద్యను అభ్యసించిన వారు కావడం విశేషం.ఈ సందర్భంగా వేద వ్యాస శాస్త్రి, స్నేహితులు గుమ్మడి చంటి,కుడిపూడి హనుమంతు, కాకి పార్థసారథి,రామోజీ శేఖర్,వంకమామిడి రమేష్, కొముజు నాగరాజు, కుసుమ శ్రీలక్ష్మి రాధా,మిత్ర బృందం పూలమాలతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నక్క వేద వ్యాస శాస్త్రికి ముందుగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.శాస్త్రి చిన్నప్పటి నుంచి కష్టపడి చదువుకున్న పైకొచ్చిన వ్యక్తిని అలాంటి వ్యక్తి నేడు ఎంతో పేరు ప్రఖ్యాతలుగాంచిన పెనుగొండ గ్రామ సొసైటీకి అధ్యక్షులుగా ఎన్నికవ్వడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు.అలాగే వేదవ్యాస శాస్త్రి వారి సతీమణి శ్యామల సోని వారికి లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వారికి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాం అన్నారు.అలాగే మునుముందు వేదవ్యాస శాస్త్రి మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని తమ ఆకాంక్షను తెలియజేశారు.

# మండల టిడిపి కోశాధికారి దుర్గపు ప్రకాష్ కు ఆర్యవైశ్యుల ఘన సన్మానం



**జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కాకినాడ జిల్లా జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కోశాధికారిగా జగ్గంపేట గ్రామానికి చెందిన 24 గంటలు మందుల షాపు అధినేత దుర్గపు ప్రకాష్ ను జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ కోశాధికారిగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ నియమించడంతో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్, జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల టిడిపి కోశాధికారిగా అవకాశం కల్పించిన జ్యోతుల నెహ్రూ, నవీన్ లకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని మండల టిడిపి అధ్యక్షులు జీను మణి బాబు, మారిశెట్టి భద్రం, ఎస్ వి ఎస్ అప్పలరాజు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు లతో కలిసి పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే 2029 ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీతో టిడిపిని అధికారం తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బోండా నూకబాబు, బోండా వీరసత్య, కంచర్ల శ్రీనివాసరావు, కొత్త శ్రీరామకృష్ణ, వి శ్రీరామ్మూర్తి, పి శంకర్,

## శ్రీశైలం అమ్మవారికి10 తులాల మేలిమి బంగారం సమర్పించిన తుగ్గలి నాగేంద్ర దంపతులు

**రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి**



**ప్రజా జ్యోతి తుగ్గలి** శనివారం శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా శ్రీశైలంలో భ్రమరాంబ మల్లికార్జున ఆలయంలో తుగ్గలి గ్రామంలో నివాసముండే, తుగ్గలి నాగేంద్ర కుటుంబ సభ్యులు 10 తులాల మేలిమి బంగారం శ్రీశైలం అమ్మవారికి అర్పించడం జరిగినది శ్రీశైలం ఆలయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాస రావు గారి ఆధ్వర్యంలో తుగ్గలి నాగేంద్ర కుటుంబ సభ్యులు అమ్మవారికి సమర్పించడం జరిగినది

## అన్నదాత -సుఖీభవ “నిధులు సందర్బంగారైతులు ట్రాక్టర్లతో భారీ ర్యాలీ



**ప్రజా జ్యోతి ఆలూరు** ఆలూరు నియోజకవర్గం కేంద్రమైన ఆలూరు పట్టణం లో “అన్నదాత -సుఖీభవ “నిధులు సందర్భంగా మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతగా 6మండలాల రైతులు ట్రాక్టర్లతో భారీ భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ బి టి నాయుడు గారు, ఆలూరు నియోజకవర్గం పరిశీలకులు పూల నాగరాజు గారు, వైకుంఠం జ్యోతి గారు,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ గారు హాజరై బొజ్జమ్మ గారు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి గారురైతు పక్షపాతి అని రైతులకు అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని “రైతు బాగుంటే - దేశం బాగుంటుంది” అనే ఉద్దేశంతో సాగు తాగునీటి ప్రాజెక్టులైన పోలవరం, పట్టిసీమ, హంద్రీనీవా, ఆలూరు నియోజకవర్గం వర ప్రధాయిని అయిన వేదవతి ప్రాజెక్టుకు నిధులు కేటాయించి ఆలూరు త్రాగు సాగునీటి కష్టాలు త్వరలోనే తీరుస్తారని ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమానికి 6మండలాల కన్వీనర్లు, మాజీ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, టీడీపీ కుటుంబ సభ్యులు కూటమి నాయకులు పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు

## ఈ నెల 18న సోమవారం ధర్నా కార్యక్రమంను విజయవంతం చేయండి




**రాయచోటి ఆగస్టు 16 ప్రజా జ్యోతి** రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఆదేశానుసారం ఈ నెల 18 న సోమవారం ఉదయం 10గంటలకు బీసీ లకు రాబోయే స్థానిక సంస్థ ల ఎన్నికలలో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని ధర్నా కార్యక్రమం ను విజయవంతం చేయాలని అన్నమయ్య జిల్లా బి ఎస్పి అధ్యక్షుడు అబ్బవరం యుగంధర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ.. జిల్లా కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు తప్పకుండా ఈ నెల 18న సోమవారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గరికి వచ్చి వినతిపత్రం కలెక్టర్ కు ఇవ్వాలని తెలిపారు.

## ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేయటం మానుకోవాలి



**- విచారణ చేపట్టిన తరువాతనే బయట పడిన కేజీబీవి ప్రిన్సిపాల్ అవినీతి**

**- నీతి,నిజాయితీ ,నిబద్ధతకు మారుపేరు కూన రవికుమార్**

**- ఆయనపై తప్పుడు విమర్శలు చేస్తే ఉపేక్షించేదే లేదు**

**- మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మి ,నాల్గవ ఎంపీటీసీ బాడాన హారిక**

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** బయట పడ్డ అవినీతి ఆరోపణలు నుండి తప్పించుకునేందుకు లో లు గు కేజీబీవి ప్రిన్సిపాల్ సౌమ్య ఆమదాలవలస ఎమ్మెల్యే,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మి ,నాల్గవ ఎంపీటీసీ బాడాన హారిక అన్నారు. ఇటీవల ఆమెపై వస్తున్న ఆరోపణలకు అధికారులు చేపట్టిన విచారణలో వాస్తవాలు రుజువు అయిన నేపద్యంలో ఆమెపై చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ మేరకు ఆమె పై వస్తున్న ఆరోపణలకు గాను విచారణ చేపట్టమని ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్ పై ఆమె బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో ఆమె చేస్తున్న తప్పుడు ఆరోపణలను ఖండిస్తూ పొందూరు మండల కేంద్రంలో మండల టిడిపి మహిళా నేతలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో గౌరవ ప్రదమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి పేద విద్యార్థులకు విద్యను అందించకుండా సీట్లను అమ్ముకోవడం,విద్యార్థులకు అందించవలసిన భోజనంలో కూడా అవినీతికి పాల్పడటం హేయనీయమైన చర్య అన్నారు. నిర్లక్ష్య వైఖరితో ఉద్యోగ విధులు నిర్వహిస్తూ ఎదుటి వ్యక్తులను కించపరిచేలా మాట్లాడటం ,పాఠశాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను చెప్పిన విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం ఆమె నైజం అన్నారు. అహంకార ,అవినీతి ధోరణితో ప్రవర్తిస్తున్న ప్రిన్సిపాల్ సౌమ్య పై వచ్చిన ఆరోపణలకు గాను ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ విచారణ చేపట్టామని ఆదేశాలు జారీ చేశారని , ఉన్నత అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటే వాటిని కప్పిపుచ్చుకునేందుకే తప్పుడు ఆరోపణలకు ,డ్రామాలకు తెరలేపడం సరికాదన్నారు. తన ట్రాన్స్ఫర్ నుండి తప్పించుకునేందుకు ప్రస్తుతం మెడికల్ లీవ్ తీసుకుందని , మెడికల్ లీవ్ తీసుకున్న మహిళా ధర్నా లో మీడియా ముందు ఎలా మాట్లాడారని ప్రశ్నించారు. దళిత మహిళా కార్డుని వినియోగించుకుని దళిత సంఘాలు , కొన్ని ఉపాధ్యాయ సంఘాలను ,వివాపు నాయకులను రెచ్చగొట్టి లేనిపోని ధర్నాలకు , తప్పుడు విమర్శలకు పాల్పడటం సమంజసం కాదని హితవు పలికారు. ఆమె గతంలో చేసిన పాఠశాలలో కూడా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.మండల.మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పైడి అరుణ , పూడ్రు లక్ష్మీ , మాజీ విద్యా కమిటీ చైర్మన్ గట్టెం రాధ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాష్టమి వేడుకల్లో చమర్తి,

**నందలూరు మదన గోపాలపురం లో ప్రజలతో కలిసి వేడుకల్లో పాల్గొన్న పార్లమెంటు అధ్యక్షులు**
**ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించిన చమర్తి, ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు**



**రాజంపేట ఆగస్టు 16 ప్రజా జ్యోతి** శ్రీకృష్ణుని కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారు ఆకాంక్షించారు. శనివారం కృష్ణాష్టమి సందర్భంగా రాజంపేట మండలం మదన గోపాలపురంలో నందలూరు మండల ప్రజలతో కలిసి కృష్ణాష్టమి వేడుకల్లో రెండు చోట్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికి మేళా తాళాలతో ఆహ్వానం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలతో కలిసి కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని శ్రీకృష్ణుని కృపతో ప్రతి ఒక్కరు సుభిక్షంగా ఉండాలని, శ్రీకృష్ణుని లాగా ప్రతి ఒక్కరూ మధ్య ఉన్న మనుషులకు అండగా నిలిచి సాయం చేసే గుణాన్ని ఏర్పరచుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, శరత్ కుమార్ రాజు, విశ్వనాథ రాజు, నందలూరు టిడిపి మండల అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య. వీరబల్లి టిడిపి అధ్యక్షుడు భాను గోపాల్ రాజు, క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, శ్రీధర్ సుబ్బరాయుడు, కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ చౌదరి, తెలుగుదేశం పార్టీ నాయకులు గంప శివ, సుబ్రహ్మణ్యం నాయుడు, బిజెపి నాయకులు మహేశ్వర రాజు, కొండ శీను, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పోలి శివకుమార్, తెలుగు యువత అధికార ప్రతినిధి పాండురాజు, నందకుమార్ నాయుడు, చలపతి, సాయి, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేయటం మానుకోవాలి

- విచారణ చేపట్టిన తరువాతనే బయట పడిన కేజీబీవి ప్రిన్సిపాల్ అవినీతి
- నీతి,నిజాయితీ ,నిబద్ధతకు మారుపేరు కూన రవికుమార్
- ఆయనపై తప్పుడు విమర్శలు చేస్తే ఉపేక్షించేదే లేదు
- మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ ,నాల్గవ ఎంపీటీసీ బాడాన హారిక



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** బయట పడ్డ అవినీతి ఆరోపణలు నుండి తప్పించుకునేందుకు లో లు గు కేజీబీవి ప్రిన్సిపాల్ సౌమ్య ఆమదాలవలస ఎమ్మెల్యే,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ ,నాల్గవ ఎంపీటీసీ బాడాన హారిక అన్నారు. ఇటీవల ఆమెపై వస్తున్న ఆరోపణలకు అధికారులు చేపట్టిన విచారణలో వాస్తవాలు రుజువు అయిన నేపధ్యంలో ఆమెపై చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ మేరకు ఆమె పై వస్తున్న ఆరోపణలకు గాను విచారణ చేపట్టమని ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్ పై ఆమె బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో ఆమె చేస్తున్న తప్పుడు ఆరోపణలను ఖండిస్తూ పొందూరు మండల కేంద్రంలో మండల టిడిపి మహిళా నేతలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో గౌరవ ప్రదమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి పేద విద్యార్థులకు విద్యను అందించకుండా సీట్లను అమ్ముకోవడం ,విద్యార్థులకు అందించవలసిన భోజనంలో కూడా అవినీతికి పాల్పడటం హేయనీయమైన చర్య అన్నారు. నిర్లక్ష్య వైఖరితో ఉద్యోగ విధులు నిర్వహిస్తూ ఎదుటి వ్యక్తులను కించపరిచేలా మాట్లాడటం ,పాఠశాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను చెప్పిన విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం ఆమె నైజం అన్నారు. అహంకార ,అవినీతి ధోరణితో ప్రవర్తిస్తున్న ప్రిన్సిపాల్ సౌమ్య పై వచ్చిన ఆరోపణలకు గాను ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ విచారణ చేపట్టామని ఆదేశాలు జారీ చేశారని ఉన్నత అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటే వాటిని కప్పిపుచ్చుకునేందుకే తప్పుడు ఆరోపణలకు ,డ్రామాలకు తెరలేపడం సరికాదన్నారు. తన ట్రాన్స్ఫర్ నుండి తప్పించుకునేందుకు ప్రస్తుతం మెడికల్ లీవ్ తీసుకుందని మెడికల్ లీవ్ తీసుకున్న మహిళా ధర్నా లో మీడియా ముందు ఎలా మాట్లాడారని ప్రశ్నించారు. దళిత మహిళా కార్డుని వినియోగించుకుని దళిత సంఘాలు కొన్ని ఉపాధ్యాయ సంఘాలను ,వివాపు నాయకులను రెచ్చగొట్టి లేనిపోని ధర్నాలకు తప్పుడు విమర్శలకు పాల్పడటం సమంజసం కాదని హితవు పలికారు. ఆమె గతంలో చేసిన పాఠశాలలో కూడా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.మండల.మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పైడి అరుణ పూర్ణు లక్ష్మీ మాజీ విద్యా కమిటీ చైర్మన్ గట్టెం రాధ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు నగరంలోని 15 ఉన్నత పాఠశాలలను వీఆర్ హైస్కూల్ తరహాలోనే అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు.



**ఆగస్టు 16, నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** శనివారం నగరంలోని 9 వ డివిజన్ లోని చిన్న బాలయ్య ,14 వ డివిజన్ లోని మల్లెల సంజీవయ్య , 45 వ డివిజన్లోని, 45 వ డివిజన్ లోని నగరపాలక ఉన్నత పాఠశాలలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. రాబోయే జూన్ మాసం నాటికి నగరంలోని 15 ఉన్నత పాఠశాలలను అన్ని హంగులతో పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పి 4 విధానంలో అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ నూతన విద్యా విధానం అనుసరించి నర్సరీ నుండి 12వ తరగతి వరకు ఒకే ప్రదేశంలో పాఠశాలలు ఉండే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఇందుకోసం ప్రతి స్కూల్లో 40 గదులు అవసరమన్నారు. త్వరలోనే ఎస్టిమేట్స్ తయారు చేయించమని ఆదేశించామన్నారు. అలాగే నిన్న ప్రారంభించిన స్త్రీ శక్తి పథకానికి మహిళల నుంచి అనూహ్య స్పందన వచ్చిందన్నారు. మహిళల ఆనందానికి హద్దులు లేవని తెలిపారు. అదేవిధంగా నెల్లూరు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. నగర ప్రజలకు మంచినీటి సౌకర్యంతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు అంతేకాకుండా కాలువలకు ఇరువైపులా గోడలు నిర్మించి, స్లాబు సైతం వేస్తామని అప్పుడు మాత్రమే దోమలు లేని నగరంగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుందన్నారు. నగరంలోని అల్లిపురం, దొంతాలి తదితర ప్రాంతాలలో ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన చెత్తను రాబోయే కొద్ది రోజుల్లో పూర్తిస్థాయిలో తొలగిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఏసీ నగర్లోని మల్లెల సంజీవయ్య పాఠశాలలో కరాటే సాధన చేస్తున్న విద్యార్థులతో మంత్రి ఫోటోలు దిగి వారి ఆనందంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మునిసిపల్ కమిషనర్ నందన్, జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు, నాయకులు వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న జీవితం నేటి తరానికి ఆచరణీయమని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ తెలిపారు.



**ఆగస్టు 16 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** శనివారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత గౌతు లచ్చన్న చిత్రపటానికి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి వెంకట లక్ష్మమ్మ, ఇతర బీసీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం గౌతు లచ్చన్న ఏ విధంగా పోరాడారో అదే విధమైన పోరాటపటిమ సమాజంలోని రుగ్మతలను తొలగించడానికి సైతం చూపారని కొనియాడారు. గాంధేయవాది అయిన గౌతు లచ్చన్న అంటరానితనం, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. హరిజన సేవాసంఘాన్ని స్థాపించి, హరిజనుల కోసం రాత్రి పాఠశాలలు ప్రారంభించి, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చురుకుగా పనిచేశారని తెలిపారు. అలాగే రైతులు, గిరిజన సంఘాలకు అండగా నిలిచారన్నారు. సమాజ నిర్మాణం కోసం వారు చేసిన అవిరళ కృషిని భావితరాల వారు ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గౌతు లచ్చన్న జయంతిని రాష్ట్ర పండుగగా నిర్ణయించిన ప్రభుత్వానికి తమ కృతజ్ఞతలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవి జిల్లా టూరిజం అధికారి ఉషశ్రీ, మత్స్యశాఖ జెడి కె. శాంతి బీసీ నాయకులు జనార్దన్ రాజు, జనార్దన్ గౌడ్ ఉప్పు భాస్కర్ పద్మజా యాదవ్, శ్రీనివాసులు శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట కు మాజీ సియం వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాక



**ఈ నెల 19 తేదీ రాజంపేట మండలం ఆకేపాడు గ్రామానికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాక**

**అన్నమయ్య జిల్లా ఆగస్టు 16 ప్రజా జ్యోతి** రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి సోదరుడు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి కుమారుడు వివాహ రిసెప్షన్ పాల్గొనున్న వైయస్ జగన్ మోహన్ రెడ్డి.

## ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**స్వగ్రామం ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి**



**చిన్నమండెం ఆగస్టు 16 ప్రజా జ్యోతి** శనివారం రోజు ఉదయం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లి లో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.అలాగే ప్రజలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి దుశాలవలు పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారు..

## ప్రజలు ఇచ్చే ప్రతి అర్జీ కి అధికారులు, నాయకులు జవాబుదారితనంగా పనిచేయాలి

**ప్రజాదర్బార్ కార్యక్రమంలో అధికారులకు ఆదేశాలు ఇచ్చిన మంత్రి మండిపల్లి**



**రాయచోటి ఆగస్టు 16 ప్రజా జ్యోతి** రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి విద్యుత్ మరియు రెవెన్యూ అధికారులకు ప్రజలకు సకాలంలో నాణ్యమైన విద్యుత్తును అందించి, రెవిన్యూ సమస్యలను తొందరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు..ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారు

## ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చర్యలు తప్పవు


**మున్సిపల్ కమీషనర్ రవి**



**రాయచోటి ఆగస్టు 16 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణంలోని కూరగాయల మార్కెట్ లో మున్సిపల్ కమీషనర్ రవి ఈ రోజు ఉదయం పర్యటించారు. వ్యాపారులతో మమేకమై, పలు సూచనలు చేశారు.మార్కెట్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,చెత్త బుట్టలు ఏర్పాటు చేసుకోవాలనిసూచించారు. ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు మార్కెట్ కి వచ్చేటప్పుడు విధిగా గుడ్డ సంచి లేదా జూట్ బ్యాగ్ వెంటతెచ్చుకోవాలని సూచించారు. రాయచోటి పట్టణ పరిశుభ్రత లో ప్రతిఒక్కరు తమవంతు సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.రాయచోటి ప్రజల నుంచి ప్రశంసలు పొందుతున్న మున్సిపల్ కమిషనర్

## శ్రావణమాస 4 వ శనివారం సందర్భంగా ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి,

**అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు**



**రాయచోటి ఆగస్టు 16 ప్రజా జ్యోతి** శనివారం రోజు మధ్యాహ్నం మండలంలోని డి అబ్బవరం గ్రామం, కమ్మపల్లి లో వెలిసిన శ్రీ శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం లో శ్రావణమాసం 4 వ శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో మండల మరియు గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## శ్రీ కృష్ణాష్టమి జన్మదినం సందర్భంగా శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి

**మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు..**



**రాయచోటి ఆగస్ట్ 16 ప్రజా జ్యోతి** శనివారం రోజు మధ్యాహ్నం శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా పట్టణంలోని వరిగ రోడ్ నందు నూతనంగా వెలిసినటు వంటి శ్రీ శ్రీ దేవకి యశోద కృష్ణ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు

# మాండవ్య నది ఒడ్డున ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో 4వ శ్రావణ శనివారం వేడుకలు



ప్రత్యేక పూజలు మరియు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ఆగస్టు 16 ప్రజా జ్యోతి** శ్రావణమాసం 4వ శనివారం సందర్భంగా అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం మాండవ్య నది ఒడ్డున ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో 4వ శనివారం వేడకలు ఘనంగా నిర్వహించారు. కాగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు గారు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి శ్రావణ శనివారం నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వారందరికీ అన్నదానం చేశారు, రామనామ స్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రసాద్ బాబు గారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన ప్రసాద్ బాబు గారికి ఆలయ కమిటీ వాకా అన్నయ్య గారు ఆత్మీయ స్వాగతం పలికి శాలువా గజమాలతో ఘనంగా సన్మానించారు.

# రాయచోటి అర్చన విద్యాసంస్థలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలతో మార్మోగిన కళాశాల ప్రాంగణం**

**వేడుకలను పర్యవేక్షించిన కరెస్పాండెంట్ డా పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి**




**అన్నమయ్య జిల్లా ఆగస్టు16 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణం లోని ఎగువ అబ్బవరం సమీపంలో ప్రసిద్ధ అర్చన విద్యాసంస్థల ప్రాంగణంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. విద్యాసంస్థల కరెస్పాండెంట్ డా. పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి నాయకత్వంలో జరిగిన ఈ వేడుకలు విద్యార్థుల ఉత్సాహంతో కళకళలాడాయి. విద్యాసంస్థల భవనాన్ని పుష్పాలతో, రంగవల్లులతో అద్భుతంగా అలంకరించారు. భక్తి సంగీతం, నృత్య ప్రదర్శనల వంటివి పండుగ శోభను రెట్టింపు చేశాయి. ప్రత్యేక ఆకర్షణగా నిర్వహించిన ఉట్టి కొట్టు పోటీలో విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని పండుగ ఉత్సాహాన్ని పెంచారు. పోటీ పరంగా జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల చురుకుదనం, సమష్టి చైతన్యం ఎంతో చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా డా. మదన మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో భక్తి భావనను, సాంస్కృతిక పరిరక్షణను ప్రోత్సహించడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. భవిష్యత్ తరాలకు మన సంప్రదాయాలను తెలియ జేయాలన్నదే మా సంకల్పమన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు భారీ సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం అన్ని వర్గాల నుంచి ప్రశంసలు అందుకుంది.

# ఒక వ్యక్తికి ఒకే ఓటు. ఉండాలి




**గోపవరం ఆగస్టు 16( ప్రజా జ్యోతి న్యూస్)** ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండాలని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లఅధ్యక్షురాలుఎన్. డివిజయజ్యోతి ఎలక్షన్ కమిషన్ ను డిమాండ్ చేశారు. ఈరోజు ఏఐసిసి మరియు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి గారి ఆదేశాల మేరకు కడప నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నినాదాలు చేసుకుంటూ అంబేద్కర్ సర్కిల్ వరకు వెళ్లి అక్కడ మీడియాతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ గారు చేపట్టిన ఓట్ చోరీ కార్యక్రమం చాలా గొప్ప ఈ కార్యక్రమాన్ని భారత దేశ ప్రజలందరూ స్వాగతించాలని ప్రతి ఒక్క మనిషికి ఒక ఓటు మాత్రమే ఉండాలని. అంతేకాకుండా రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే ప్రతి పౌరునికి ఒక్క ఓటు మాత్రమే ఉండే విధంగా చూస్తాడని. ప్రస్తుతము ఉన్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఓటు వేసుకునే హక్కును కోల్పోతున్నారని ఎవరి ప్రభుత్వం రావాలంటే వారి ఇష్టారాజ్యంగా ఓట్లు వేసుకుంటు ప్రజాస్వామ్య వ్యవస్థను కూని చేస్తున్నారని వీటిని అన్నిటిని వ్యతిరేకిస్తూ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు ఒక ఉద్యమం చేపట్టారని. దానికి అందరూ మద్దతు ఇచ్చి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని కోరారు ప్రజలందరికీ న్యాయం జరగాలంటే ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని. రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ పీర్,కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జ్ శివ మోహన్ రెడ్డి , ప్రొద్దుటూరు నియోజకవర్గం ఇంచార్జ్ ఇర్ఫాన్ , రాష్ట్రకాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరి అలీ ఖాన్. కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీలు సులోచనమ్మ, ఏకాదశి రెడ్డి ,రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రటరీలు మైనుద్దీన్, కమల్ భాష, కడప నగరం డివిజన్ ఇన్చార్జులు హరి ప్రసాద్, ముబారక్ భాషా, నీలం గఫార్, అమీద్, అమిద్ అలీ, సిద్దిక్ ,హుస్సేన్ భాష , కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరు భాష, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బెడ్ సీట్లు ఫోకస్ లైట్ వితరణ.**



**పోడూరు,ఆచంట, ఆగస్టు 16,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు లు అన్నారు. పాలకొల్లు గ్రామానికి చెందిన నాలం సీతారత్నం ట్రస్ట్ తరపున ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 12 నూతన బెడ్ సీట్లు, పిల్లో కవర్లో, ఆపరేషన్ థియేటర్ కు సంబంధించి ఫోకస్ లైట్ ను ట్రస్ట్ సభ్యులు గుప్తా, పద్మ, మోహజీ, వాణి, వై వి సత్యనారాయణలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి హైందవి అభినందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఇరువురు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సిబ్బంది కలిసిమెలిసి పనిచేసే మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మోహన్, ఎమ్ ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎం లో, ఆశా కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):** శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని గుంతకల్లు పట్టణం యాదవ సంఘాల ప్రత్యేక ఆహ్వానం మేరకు గుంతకల్లు పట్టణం నందు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుమ్మనూరు నారాయణ స్వామి శ్రీకృష్ణ మందిరం నందు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు మరియు గుంతకల్లు పట్టణ మరియు మండల యాదవ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రం అందుకున్న ఎస్సైను సన్మానించిన నామన.బుజ్జి



**తాళ్లపూడి,ఆగస్టు16, ప్రజాజ్యోతి న్యూస్** 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్ర పర్యా టక సాంస్కృతిక మరియు సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కందుల. దుర్గేష్ మరియు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ చేతుల మీదగా తాళ్లపూడి పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులను నిర్వహిస్తున్న టి.రామకృష్ణ ఉత్తమ సేవ ప్రశంసా పత్రాన్ని శుక్రవారం అందుకున్న సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గ కాపు జేఏసీ మరియు తాళ్లపూడి గ్రామ కమిటీ అధ్యక్షులు నామన.సత్యనారాయణ (బుజ్జి) మర్యాదపూర్వకంగా ఎస్సై. రామకృష్ణ ను కలిసి అభినందించి దుస్సాలువాతో సన్మానించారు

## ఆర్మీ జవాన్ దేవరింటి రాజశేఖర్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 16 ప్రజా జ్యోతి** దేశ రక్షణ కోసం జమ్మూ కాశ్మీర్ లో విధులు నిర్వహిస్తూ 2022 ఆగస్టు 16వ తేదీన ఆర్మీ క్యాంపులో జవానులు ప్రయాణిస్తున్న వాహనం లోయలో పడిన ఘటనలో మృతి చెందిన సంబేపల్లి మండలం అంబేద్కర్ కాలనీకి చెందిన దేవరింటి రాజశేఖర్ గారి వర్ధంతి సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ గారి ఆధ్వర్యంలోని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అదికార ప్రతీనిధి దొడ్డి సురేష్ నాయకులు ఆర్మీ జవాన్ దేవరింటి రాజశేఖర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ సంబేపల్లి ఏపీ ఎమ్మార్పీఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎద్దులపల్లి చెన్నకేశవులు, ఏపీ ఎమ్మార్పీఎస్ రాయచోటి నియోజకవర్గం ఇంచార్జ్ సివి రమణ,రామాపురం మండల గౌరవ అధ్యక్షులు వల్లిపురం రమణయ్య, ఆంజనేయులు మరియు ఆర్మీ అధికారులు పాల్గొన్నారు.

## జయన్న ను అభినందించిన కసాపురం యస్.ఐ టి.పి.వెంకటస్వామి



**గుంతకల్లు ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ పి.జయన్న శనివారం కసాపురం ఆంజనేయ స్వామి దర్శనానికి వెళ్ళిన సందర్భం లో అక్కడ ఉన్న యస్.ఐ.వెంకటస్వామీని జయన్న మర్యాద పూర్వకంగా కలిశారు. ఎక్కడో మారుమూల యర్రగుంట గ్రామం నుంచి వచ్చి గుంతకల్లు లో అనేక మంది పేద విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ను అందిస్తూ స్వయం ఉపాధి వైపు అడుగులు వేయిస్తూ అనేక సామాజిక సేవా కార్యక్ర మాలు చేస్తూ ముందుకు వెళుతున్నందుకు జయన్నను ఎస్ ఐ వెంకటస్వామి అభినందించారు.

## పోరాట యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న

**- వార్డెన్ లోలుగు నూకరాజు**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రజా పోరాట యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న అని వార్డెన్ లోలుగు నూకరాజు అన్నారు. గౌతు లచ్చన్న 116 వ జయంతి వేడుకలను ప్రభుత్వ బాలుర వసతి గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ రైతులు ,కార్మికులు ,వెనుకబడిన వర్గాల కొరకు ఆయన విశేషంగా కృషి చేశారన్నారు. ప్రజా సేవకుడిగా ఆయన చూపిన నిజాయితీ ,త్యాగం ప్రతీ ఒక్కరికి ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలురు ,వసతి గృహం సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగులపై కక్ష కట్టిన కూటమి ప్రభుత్వం

**కూటమి కుట్రలకు బలైపోతున్న దివ్యాంగుల జీవితాలు**
**స్టేట్ పబ్లిసిటీ వింగ్ జాయింట్ సెక్రటరీ బత్తల వెంకటరమణ**

**అన్నమయ్య జిల్లా ఆగస్టు 16 ప్రజా జ్యోతి** ఎన్నికల ముందు దివ్యాంగుల సాధికారాతే మా ధ్యేయం ఆత్మగౌరవమే మా లక్ష్యం అని అమలు కానీ హామీలతో దివ్యాంగులను నమ్మించి వారి ఓట్లతో గద్దెనెక్కిన కూటమి అధికారం చేపట్టిన ఆరు నెలలకే దివ్యాంగుల పట్ల కుట్రలు పథకం ప్రకారం అమలుకు నాంది పలికి సదరం సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్ లకు తెర తీసి పింఛన్ దారుల అర్హతను పునర్ పరిశీలన చేసుకోమని నానా ఇబ్బందులు పెడుతూ నేడు కుట్రలో చివరి అంకానికి రావడం జరిగింది అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది లక్షల 20వేల మంది దివ్యాంగులైన అర్హులు పెన్షన్లు పొందుతూ ఉంటే వారందరికీ వైకల్య పునర్ పరిశీలన చేసి వారిలో వేల సంఖ్యలో లక్షల సంఖ్యలో లబ్ధిదారులను అనర్హులుగా చిత్రీకరించి వారి జీవితాలపై ఆర్థిక మూలాలపై దెబ్బతీసే విధంగా నేడు ప్రభుత్వం కుట్రపూరితంగా పెన్షన్లు తొలగింపు ప్రక్రియకు కంకణం గట్టుకొని వైకల్యంతో ఉన్నవారికి పోలియో వ్యాధిగ్రస్తులకు వారి వైకల్య శాతంలో భారీ మార్పులు చేస్తూ ఇప్పటివరకు పర్మినెంట్ సర్టిఫికెట్లతో పెన్షన్లు పొందుతున్న వారికి వారి వైఖల్య శాతాన్ని తగ్గించి ఉదా.. 20 30 సంవత్సరాల నుండి 90% వైఖల్యం ఉన్న వారిని నేడు పునర్ పరిశీలన చేసి 60 శాతం వైకల్యాన్ని ధ్రువీకరించి టెంపరరీ సర్టిఫికెట్లు మంజూరు చేయటం చాలా దారుణం రాష్ట్రంలో ఇంత దారుణమైన పరిస్థితులు కొనసాగుతున్న తరుణంలో దివ్యాంగులకు మెరుగైన జీవన భద్రత కల్పిస్తానని ప్రభుత్వం ద్వారా అందించేటువంటి అన్ని సంక్షేమ పథకాలలో వారికి రావలసిన రాయితీలు వాటాలు ఇప్పించే దానిలో నేను బాధ్యత తీసుకొని దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తానని నన్ను నమ్మండి అని దివ్యాంగులను వంచించిన మోసం చేసిన ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జనసేన అధ్యక్షులు కూడా కనీసం దివ్యాంగులకు జరుగుతున్న అన్యాయం పట్ల నోరు మెదపకపోవడం కడుశోచనీయమని దివ్యాంగుల సమాజం మొత్తం గగ్గోలు పెడుతున్న వారికి చీమకుట్టినట్టైనా లేదు ఒక విధంగా చెప్పాలంటే దివ్యాంగుల సమాజం మొత్తం పవన్ కళ్యాణ్ వైపు చూసి కూటమి ప్రభుత్వాన్ని హక్కున చేర్చుకొని విలువైన ఓట్లు వేసి అధికారాన్ని అందించారు ఇటువంటి దివ్యాంగులను సైతం పవన్ కళ్యాణ్ మరిచిపోవటం చాలా దారుణం అని ఇప్పటికైనా ప్రభుత్వం దివ్యాంగులకు జరుగుతున్న అన్యాయాన్ని గ్రహించి మరోసారి వారి నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని దివ్యాంగుల సమాజానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగులందరికి న్యాయపోరాటం చేస్తామని వైఎస్ఆర్ సీపీ స్టేట్ పబ్లిసిటీ వింగ్ జాయింట్ సెక్రటరీ బత్తల వెంకటరమణ ఆగ్రహం వ్యక్తం చేశారు రాబోయే రోజుల్లో అతి త్వరలోనే దివ్యాంగుల పట్ల కొనసాగుతున్న దారుణాలను వారికి జరుగుతున్న అన్యాయాలను మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ఆర్సిపి జాతీయ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి ఖచ్చితంగా అర్హులైన దివ్యాంగుల పక్షాన పోరాటం చేయడానికి వైఎస్సార్సీపీ దివ్యాంగుల విభాగం తరుపున గట్టిగా పోరాటం చేస్తుందని లబ్ధిదారులకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తుందని ఈ కార్యక్రమంలో



దివ్యాంగులను దివ్యాంగ సంఘాలను ప్రతి ఒక్కరిని కలుపుకుని ముందుకు పోయి జరుగుతున్న దాస్టికాన్ని ఎండగడతామని బత్తల వెంకటరమణ హెచ్చరించారు.

# నక్కల కాలువ ముంపుకు శాశ్వత పరిష్కారం చూపాలి.





**ఏపి కౌలురైతుల సంఘం డిమాండ్.**

**పోడూరు, ఆగస్టు 16,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** జిల్లాలో అనేక గ్రామాలు 30 వేల ఎకరాల పరిధిలో ప్రవహిస్తున్న నక్కల కాలువ మురుగు డ్రైన్ కి శాశ్వత పరిష్కారం చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. జిల్లాలో కురిసిన అధిక వర్షాలకు మునకకు గురైన పంట పొలాలను పరిశీలించేందుకు ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు ఆచంట, పెనుగొండ మండలాల్లో శనివారం పర్యటించామని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాలకు, నక్కల కాలువ ముంపు వల్ల శేషమ్మచెరువు,మార్టేరు దొడ్డ, తూర్పుపాలెం, నెగ్గిపూడి, కొతాలపర్రు, సోమరాజు చెరువు గ్రామాల్లో పంటపొలాలు తీవ్రమైన మనకకు గురైయ్యాయ న్నారు. ఈ భూములన్నీ కౌలురైతులే సాగు చేస్తున్నారని ఇప్పటికే ఎకరాకు పదిహేను వేల రూపాయలు పెట్టుబడి పెట్టి నష్ట పోయారని తెలిపారు. పలువురు రైతులు మాట్లాడుతూ దీనికి ప్రధాన కారణం పద్నాల చెరువు, మంగళ పాలెం వద్ద కాలువపై ఉన్న వంతెన చిన్నగా నిర్మించి రెండు తూములే ఏర్పాటు చేయడంతో నీరు లాగడం లేదని తెలిపారన్నారు. పంట దెబ్బతిన్న ప్రతీసారి పంటనష్టం కౌలురైతులకు ఇవ్వకుండా భూయజ మానులకే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. దీనికి శాశ్వత పరిష్కారంగా వడ్డిలంక డ్యామ్ వద్ద కోట్లాది రూపాయలతో నిర్మించిన లిఫ్ట్ ఇరిగేషన్ మోటర్లను ఆదునీకరించి, డ్యామ్ అవతలి వైపుకు పైపులు నిర్మించి ముంపునీరు బయటకు తోడేలా చర్యలు తీసుకొని శాశ్వత పరిష్కారం చేయాలని,పంట కోల్పోయిన కౌలురైతులను గుర్తించి, పంటనష్టం ఇవ్వాలని, ఉచితంగా విత్తనాలు, ఎరువులు ఇవ్వాలని రామాంజనే యులు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కౌలురైతులు కేతా పద్మారావు, గుత్తుల ఏడుకొండలు, దొంగ సోమేశ్వరరావు , చింతపల్లి కొండయ్య, కడలి శ్రీను, గుబ్బల చినరాముడు తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై పంటల బీమా భారం మోపిన కూటమి ప్రభుత్వం ...

**- ఉచిత పంటల బీమాకు మంగళం ...**
**మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి..**

**పాతపట్నం ఆగస్టు 16, ప్రజా జ్యోతి న్యూస్..** గత ఐదేళ్లుగా రైతులకు అండగా నిలిచిన వై.ఎస్.ఆర్ ఉచిత పంటల బీమా పథకాన్ని కూటమి ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమని వై.ఎస్.ఆర్.సి.పి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్రంగా ఖండించారు. గతంలో చంద్రబాబు నాయుడు వ్యవసాయం దండగ అని వ్యాఖ్యానించారని, ఇప్పుడు రైతు వ్యతిరేకకొనసాగిస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారని అన్నారు.జగన్ ప్రభుత్వం ఐదేళ్ల పాటు రైతులపై పైసా భారం పడకుండా, విజయవంతంగా అమలు చేసిన ఉచిత పంటల బీమా పథకానికి కూటమి ప్రభుత్వం మంగళం పాడిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఎలాంటి సాయం అందించకపోగా, పంటల బీమా ప్రీమియం భారాన్ని వారిపై మోపారన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఏ సీజన్లో పంట దెబ్బతింటే, అదే సీజన్ ముగిసేలోగా రైతులకు పరిహారం లభించిందని, దానితో వారు ప్రశాంతంగా ఉన్నారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు రైతులు ప్రీమియం కడితేనే బీమా వర్తిస్తుందని ప్రభుత్వం తేల్చి చెప్పిందన్నారు.వై.ఎస్.ఆర్ ఉచిత పంటల బీమా పథకం దేశంలోనే అత్యుత్తమమైనదిగా కేంద్ర ప్రభుత్వం గుర్తించి, 2023లో 'ఇన్నోవేషన్ కేటగిరీ' కింద అవార్డును కూడా ప్రదానం చేసిందని తెలిపారు. ఈ-క్రాప్ నమోదును ప్రామాణికంగా తీసుకుని, రైతు సాగు చేసిన ప్రతి పంటకూ యూనివర్సల్ కవరేజ్ కల్పించడం వల్ల పెట్టుబడుల కోసం రైతులు అప్పుల బాధ నుంచి బయటపడ్డారని అన్నారు. ఈ పథకం స్ఫూర్తితో ఫసల్ బీమాలో కూడా మార్పులు జరిగాయని గుర్తు చేశారు.ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రీమియం చెల్లింపు గడువు ముగిసినప్పటికీ, మొత్తం 86 లక్షల ఎకరాలకు గాను కేవలం 14.15 లక్షల ఎకరాలకు మాత్రమే బీమా చేయించుకున్నారని, ఇందులో సొంతంగా డబ్బులు చెల్లించిన రైతులు 10.97 లక్షలు మాత్రమేనని అన్నారు. గత ఖరీఫ్‌తో పోలిస్తే, ఈసారి 71.85 లక్షల ఎకరాలు బీమా పరిధిలోకి రాలేకపోయాయని, దీనికి కారణం ప్రీమియం చెల్లించలేకపోవడమేనని స్పష్టం చేశారు.జగన్ ప్రభుత్వం ఐదేళ్ల పాటు రైతులకు అన్ని విధాలా అండగా నిలబడిందని,




ఈ-క్రాప్ ద్వారా నమోదు చేసిన ప్రతి పంటకూ యూనివర్సల్ కవరేజ్ కల్పించిందని అన్నారు. అయితే ప్రస్తుత టీడీపీ కూటమి పాలనలో రైతులకు భద్రత, భరోసా కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక విధానాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఉచిత పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

# ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న గారి 116వ జయంతి.

**పాతపట్నం ఆగస్టు 16, ప్రజా జ్యోతి న్యూస్**
ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు డాక్టర్ గౌతు లచ్చన్న గారి 116వ జయంతి కార్యక్రమం పాతపట్నంలో రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. మొదటిగా లచ్చన్న చిత్రపటానికి జాతీయ నూలుపోగులు వేసి ఘనముగా నివాళులర్పించడం అయినది.ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ లచ్చన్న మెట్రిక్యులేషన్ చదువుతుండగానే తన 21వ ఏట గాంధీజీ గారి పిలుపు విని, విద్యకు స్వస్తి చెప్పి, స్వాతంత్రోద్యములో పాల్గొన్నారు. 1930లో ఉప్పు సత్యాగ్రహంలో, 1932లో శాసనోల్లంఘన ఉద్యమంలో, 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. తన రాజకీయ గురువైన ఎన్. జి. రంగా తో కలిసి రైతు ఉద్యమంలో పాల్గొన్నారు. అనేక సార్లు బ్రిటిష్ వారు జైల్లో పెట్టించారు. లచ్చన్న ధైర్యానికి, సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి లచ్చన్న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత శాసనసభ్యులుగా, మంత్రిగా రాష్ట్రానికి అనేక సేవలు అందించారు. విద్యుత్ శాఖ మంత్రిగా పాతపట్నానికి విద్యుత్తును, అనేక కోలణీలను ఏర్పాటుకు కృషి చేశారు. తన ప్రియ శిష్యుడైన పైల సుబ్బారావుకి రాజకీయ ఓ నామాలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పి. అనిల్, పి. హేమలత, పి. పర్ణిక, ఎల్. రోజా పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ నాగారపమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి



**రాయచోటి ఆగస్ట్ 16 ప్రజా జ్యోతి** శనివారం రోజు రాత్రి పట్టణంలోని కాలనీలో నూతనంగా వెలిసినటు వంటి శ్రీ శ్రీ నాగరపమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో మిట్ట సంజీవరెడ్డి మరియు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారుద

## కల్లూరులో కన్నుల పండుగ లా కృష్ణాష్టమి వేడుకలు



**గార్లదిన్నె ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు 16..2025** గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామం నందు త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కృష్ణాష్టమి వేడుకలలో భాగంగా కృష్ణుడు గోపిక వెశోద్ధారలతో పలువురుని ఆకట్టుకోవడం జరిగింది ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక కల్లూరు కమిటీ వారు కృష్ణ జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించే సాగర ఐదు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలను ఒక్కరోజు ప్రత్యేక అలంకరణతో శ్రీకృష్ణుని అలంకరించి వేడుకలు నిర్వహించే సాగించడం జరుగుతుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తాదులు గ్రామీణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సామాన్యుల కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రజానాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న

**సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్**



**బాపట్ల ఆగస్టు 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రైతు కూలీల హక్కుల కోసం నిరంతరం పోరాడిన సర్దార్ గౌతు లచ్చన్న సేవలు అపూర్వమని ఇన్చార్జ్ సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన జయంతి సందర్భంగా చీల్ రోడ్‌లోని విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. యువత ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆర్డీవో గ్లోరియ మాట్లాడుతూ లచ్చన్న బాటలో నేటి తరం నడవాలని సూచించారు. కార్యక్రమంలో బౌడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బీసీ సంక్షేమ అధికారి శివలీల, డీపీవో ప్రభాకర్, డిఆర్డిఏ పీడీ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా వేణుగోపాల స్వామికి పూజలు నిర్వహిస్తున్న పశు వైద్య సిబ్బంది.



**పాతపట్నం ఆగస్టు 16 ప్రజా జ్యోతి న్యూస్..** శ్రీకృష్ణ తత్వాన్ని అందరు కూడా అర్థం చేసుకొని తదనగుణంగా జీవన విధానాన్ని కొనసాగించాలని సహాయ సంచాలకులు డాక్టర్ మంద లోకనాథం మరియు డాక్టర్ మంచు కరుణాకర్ రావు పిలుపునిచ్చారు. స్థానిక పశు వుల ఆసుపత్రిలో శ్రీకృష్ణ జన్మాష్టం సందర్భంగా వేణుగోపాల స్వామికి కుటుంబ సభ్యులు మరియు సిబ్బందితో కలిసి పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా భగవద్గీతలోని శ్రీకృష్ణ తత్వాన్ని అర్థం చేసుకొని తదనుగుణంగా మన దైనందిన జీవితాన్ని మలుచుకోవాలని చెప్పారు. ప్రతి వ్యక్తికి మరణం తప్పదని మరణించే లోపు తనని తాను ఏ విధంగా మార్చుకోవాలో, ఏ విధంగా నడుచుకోవాలో భగవద్గీత మనకి చెప్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు డాక్టర్ పి అనిల్, కిరణ్ ,సిబ్బంది సింహాచలం, గుణాలమ్మ, కుమారి ,నారాయణ, తార కేసు, మోహన్, బాలకృష్ణ, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.ద

## సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలలో నివాళులు అర్పించిన టిడిపి నాయకులు,కార్యకర్తలు.




**పాతపట్నం ఆగస్టు 16 ప్రజా జ్యోతి న్యూస్** స్వాతంత్ర సమరయోధుడు వెనుకబడిన వర్గాల ముద్దుబిడ్డ బీసీల ఆత్మ గౌరవానికి ప్రత్యేకగా నిలిచిన సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలను ప్రభుత్వ అధికారికంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించి నివాళులు అర్పించిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు, జయంతి వేడుకల్లో పాల్గొన్న పూలమాలలు వేసిన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# సర్దార్ గౌతు లచ్చన్న భావి తరాలకు స్ఫూర్తి:

**శ్రీకాకుళం జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి..**



**కొత్తూరు, ఆగస్టు 16, ప్రజా జ్యోతి న్యూస్** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండల కేంద్రంలో జరిగిన సర్దార్ గౌతు లచ్చన్న(ఆగస్టు 16 1909 - 2006 ఏప్రిల్ 19) 116వ జయంతి వేడుకలలో శనివారం శ్రీకాకుళం జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ పేరుతో సార్ధకం చేసుకున్న ఏకైక వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న అని కొనియాడారు. అంతటి మహోన్నత వ్యక్తి మన జిల్లా వాసుడు కావడం జిల్లా వాసుల అదృష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్లెమ్మ సర్పంచ్ లోతుగడ్డ భగవాన్ దాస్ నాయుడు, ఎద్దు శ్రీను నాయుడు, టీడీపీ కర్లెమ్మ యూనిట్ ఇంచార్జి మడపాన రాజారావు,కాదూరి వాసు, చోడవరపు ఉపేంద్ర, ఎద్దు జగది తదితరులు పాల్గొన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న స్వాతంత్ర్య సమరం, రాజకీయ ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరించిన సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని ఏటా అధికారికంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడంపై జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 1909 ఆగస్టు 16న సోంపేట మండలం బారువలో ఓ పేద కల్లుగీత కార్మిక కుటుంబంలో జన్మించిన ఆయన చదువుకునే సమయంలోనే గాంధీ పిలుపు మేరకు స్వాతంత్ర్య పోరాటం వైపు ఆకర్షితుడై వివిధ ఉద్యమాలకు నాయకత్వం వహించారు. 9 నెలలకు పైగా జైలు శిక్షకు గురయ్యారు. పలాసలో అఖిల భారత కిసాన్ సభ నిర్వహణలో ప్రధాన పాత్ర పోషించడంతో ప్రజలతో సర్దార్ బిరుదు పొందారు. ఇచ్ఛాపురం నుంచి మద్రాస్ వరకు రైతు పాదయాత్ర చేశారు. హరిజన రక్షణ యాత్ర, ఇండియన్ ట్రేడ్ యూనియ రాష్ట్ర అధ్యక్షుడిగా కార్మికుల తరపున పోరాడారు. ఎమ్మెల్యేగా ఏడు సార్లు. 1952 నుంచి తెదేపా ఆవిర్భావం వరకు జరిగిన శాసనసభ సార్వత్రిక ఎన్నికల్లో రెండు సార్లు మినహా ఏడు సార్లు ఆయన విజయం సాధించారు. 1967లో శ్రీకాకుళం ఎంపీగా విజయం సాధించి గురువు రంగా కోసం వదులుకున్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు, బెజవాడ గోపాల్రెడ్డి సారథ్యంలో విద్యుత్తు, కార్మిక శాఖల మంత్రిగా పని చేశారు. సర్దార్ జయంతి అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని ఆయన మనవరాలు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాల్లో ముఖ్య అతిదిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్..





**ఆలయ అభివృద్ధికి 50,000/- వేలు విరాళం ఇచ్చిన ఎమ్మెల్యే ఎంజీఆర్..**

**హిరమండలం ఆగస్టు 16, ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలంలోని ప్రసిద్ధ కుర్మ గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శ్రద్ధా భక్తులతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ముఖ్య అతిథిగా హాజరై, భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కుర్మ గ్రామ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి మన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక. కుర్మ గ్రామం ఈ ప్రాంతానికి ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం. ఇక్కడ జరిగే పండుగలు ప్రజలందరికీ ఐక్యత, సత్సంగం, ధర్మబద్ధత అనే విలువలను గుర్తు చేస్తాయి. గ్రామ అభివృద్ధి, ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తాను"అని హామీ ఇచ్చారు. గ్రామ పెద్దలు, యువత, మహిళలు ఎమ్మెల్యేని ఘనంగా స్వాగతించి, పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

# అన్నవరం సత్య దేవుని కొండకు భక్తుల సౌకర్యార్థం బస్సు అందించిన అరబిందో ఫార్మా ఫౌండేషన్





**అన్నవరం ఆగస్టు 16 రిపోర్టర్ వి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకోవడానికి దేశం నలుమూలల నుంచి ప్రతి రోజు వేలాదిగా భక్తులు తరలివస్తుంటారు. ఈ క్రమంలో రత్నగిరి నుంచి సత్యగిరి కొండపైకి రావడానికి ప్రైవేట్ వాహనదారులు అధిక మొత్తం భక్తుల నుంచి వసూలు చేస్తున్నారని ఇది పేద భక్తులకు ఎంతో భారంగా మారిన విషయం విదితమే ఈ విషయాన్ని తెలుసుకున్న శ్రీ కె. నిత్యానంద రెడ్డి, అరబిందో ఫార్మా లిమిటెడ్ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ మరియు అరబిందో ఫార్మా ఫౌండేషన్ డైరెక్టర్ గారి ఆదేశాల మేరకు 32 లక్షలు పైబడి వ్యయంతో అధునాతన సౌకర్యాలతో 42 మందికి పైగా ప్రయాణికులు కూర్చొని వెళ్లగలిగే బస్సు ను ఈ రోజు శ్రీ ఎం రామకృష్ణ , హెడ్, లైఫియస్ ఫార్మా లిమిటెడ్ మరియు జేబీఎన్ రెడ్డి హెడ్, ఈ హెచ్ ఎస్ విభాగం, అరబిందో ఫార్మా లిమిటెడ్ వారి చేతుల మీదుగా శ్రీ సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు డిప్యూటీ కలెక్టర్ శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం వారికి ఆలయ సిబ్బంది మరియు భక్తుల సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ, జేబీయన్ రెడ్డి వారు మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు రవాణా సదుపాయం విషయంలో ఏ మాత్రం ఇబ్బంది పడకుండా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో శ్రీ నిత్యా నంద రెడ్డి ఆదేశాల మేరకు ఖర్చు గురించి ఏమాత్రం ఆలోచించకుండా భక్తుల ఇబ్బందిని తొలగించడమే లక్ష్యంగా దేవస్థానం వారు అడిగిన వెంటనే సానుకూలంగా స్పందించి ఈ బస్సును అందజేసామని దీనితో భక్తుల ప్రయాణ ఇక్కట్లు పూర్తిగా తొలగి పోతాయని భావిస్తున్నామని ఈ సందర్భంగా ఉటంకించారు. దేశం నలుమూలల నుంచి అనేక మంది భక్తులు వారి వారి కుటుంబాలతో సహా స్వామివారిని దర్శనార్థం వస్తుంటారని వీరిలో ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, పిల్లలు రవాణా విషయంలో చాలా ఇబ్బంది పడేవారని, అరబిందో ఫార్మా ఫౌండేషన్ వారు స్పష్టించదంతో అందించిన ఈ బస్సు ద్వారా భక్తులు ముఖ్యంగా పేద మధ్యతరగతి వర్గాల వారు కొండ పై వరకు ఎటువంటి రవాణా ఖర్చు లేకుండా ఉచితంగా వచ్చి స్వామి వారి దర్శనం పొందగలరని, ఇటువంటి మహత్కార్యానికి ప్రోత్సాహాన్ని అందిస్తున్న శ్రీ నిత్యానంద రెడ్డి ని మరియు అరబిందో ఫార్మాఫౌండేషన్ వారిని ఎంతగానో ఈ సందర్భంగా ఎంతగానో శ్లాఘించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటు ఆలయ సిబ్బంది మరియు అరబిందో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రశంసా పత్రాలు పొందిన కర్లపాలెం మండల అధికారులకు అభినందనలు

**ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు**

**బాపట్ల ఆగస్టు 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రశంసా పత్రాలు అందుకున్న కర్లపాలెం మండల అధికారులు, ఉద్యోగులకు ఎంపీటీసీ సభ్యులు %ని% రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సమక్షంలో ప్రశంసా పత్రాలు పొందిన కర్లపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవీందర్, ఎంపీపీ ఓ రజనీ, వ్యవసాయ అధికారి సుమంత్, పంచాయతీ కార్యదర్శి సునీత, పాల్టే గ్రామ ఆయుర్వేద వైద్యులు సిద్దార్థలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఉద్యోగ బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహిస్తూ భవిష్యత్తులో మరిన్ని గౌరవాలు పొందాలని ఆకాంక్షించారు.



## ఏలూరులో ఉత్సాహంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు




**కాకినాడ ఆగస్టు 16 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలం ఏలూరులో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన ఉట్టి కోట్టే కార్యాక్రమాన్ని శ్రీకృష్ణ భక్తులు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. దాడిశెట్టి గోపి భక్తిశ్రద్ధలతో, నియమనిష్టలతో ఉండి ఉట్టి కొట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దాడిశెట్టి రాణి చక్రధర్, దాడిశెట్టి అనంత బాబ్జి,కొట్టేటి అబ్బులు, సత్యారావు, సూర్యారావు చిన్నయ్య,శేషగిరి,శేషు,నాని, హరి,గోపి,చిన్నా,మహిళలు పాల్గొని ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని తిలకించారు. ఉదయం నుండి ఏకాహం నిర్వహించి శ్రీకృష్ణునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు

## వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**కాకినాడ ఆగస్టు 16 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** పత్తిపాడు మండలం రౌతుపాలెం గ్రామంలో శ్రీ కృష్ణ జనాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,పెద్దలు ఉత్సాహంగా పాల్గొని భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించార. ఈ కార్యక్రమానికి బిసివై పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి గొంప శివకుమార్ యాదవ్ విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి ఏర్పాటుచేసిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు,మహిళలు పాల్గొని ఉత్సాహంగా తిలకించారు. ఈ కార్యక్రమానికి పెద్దలు సానబోయిన కుశరాజు,మన్యాల వీరబాబు పక్కుర్తి శ్రీను, సానబోయిన ఆది బాబు,కుండల శ్రీను,గుండం సత్తిబాబు,కర్రి సూరిబాబు,మన్యాల సత్తిబాబు,మన్యాల కుశరాజు,పక్కుర్తి అప్పారావు, బుద్దాల అప్పారావు,అల్లి నాగేశ్వరరావు,కొర్ని సతీష్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా అన్నవరం సత్యదేవుని దర్శించుకున్న ఎమ్మెల్యే సత్య ప్రభ



**అన్నవరం ఆగస్టు 16 ప్రజా జ్యోతి రిపోర్టర్ వి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శ్రీకృష్ణాష్టమి పర్వదినము సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ సత్య నారాయణ స్వామి వారిని కూటమి శ్రేణులతో కలిసి దర్శించుకున్నారు.. స్వామివారి కృపతో నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ స్వామివారికి ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు వెన్న శివ ఏళ్ళ జగదీష్ వీర్ల సూరిబాబు బొమ్మిడి సత్తిబాబు రాజాల చిట్టిబాబు మద్దు వీరబాబు పలివెల సతీష్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## కర్నూలు వ్యవసాయ మార్కెట్ నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం

**ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ఆధ్వర్యంలో**





**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 16** కర్నూలు వ్యవసాయ మార్కెట్ నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణస్వీకారం అట్టహాసంగా జరిగింది. మార్కెట్ ఆవరణలో జరిగిన ఈకార్యక్రమంలో రాష్ట్ర మంత్రి టీజీ. భరత్ పాల్గొన్నారు. నూతన చైర్మన్ గా గోల్కొండ అబ్బుత్ బీ, వైస్. చైర్మన్ గా శేషగిరి శెట్టి గజమాలతో స్వాగతం పలికారు. మార్కెట్ యార్డు కార్యదర్శి జయలక్ష్మి నూతన పాలకమండలి సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ కర్నూలు నియోజకవర్గానికి చెందిన మార్కెట్ కమిటీ ని గత ప్రభుత్వంలో ఇతర నియోజకవర్గ నాయకులు పదవులు తీసుకున్నారని కూటమి ప్రభుత్వంలో అలాంటి పనులు జరగవని తెలిపారు. మార్కెట్ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాజీ ఎమ్మెల్యే ఆదోని మీనాక్షి నాయుడు కల్లూరు సింగిల్ విండో అధ్యక్షుడు వర్ల కురువ శేఖర్ రాష్ట్ర ఎస్సీ సహకార కార్పొరేషన్ చైర్మన్ ఆకె పోగు ప్రభాకర్ బీసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ విజయ్ కుమార్ నాగరాజ్ యాదవ్ పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు వ్యవసాయ రైతులు పాల్గొన్నారు

# బాబు గారు బ్రాండ్ కోసం జిల్లాల మార్పులు చేస్తున్నారా..

**బాబు గారు దయవుంచి రాయచోటి జిల్లా కేంద్రంగా ఉంచండి**

**రాయచోటి జిల్లా కేంద్రం చేసిన కష్టం నీటి పాలు కాబోతుందా..?**

**అన్నమయ్య జిల్లా సాధన కమిటీ ఉపాధ్యక్షులు సిబ్యాల విజయభాస్కర్**

**అన్నమయ్య జిల్లా ఆగస్టు 16 ప్రజా జ్యోతి** బాబు గారు కొత్త జిల్లాలలో రాయచోటి పేరు లేకపోవడం బాధాకరం ఎంతోమంది ఎన్నో రోజులు నిరాహార దీక్షలు ఎన్నో ఉద్యమాలు ఎంతో కష్టపడి జిల్లాను తీసుకువస్తే.. అన్నమయ్య జిల్లా సాధన కమిటీ ఉపాధ్యక్షులు సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ ఈరోజు చంద్రబాబు నాయుడు గారు జిల్లాల పున్కకరణ పేరుతో రాయచోటిని తొలగించాలని చూస్తున్నారు ఇది రాయచోటి నియోజకవర్గం ప్రజలు జీర్ణించుకోలేని విషయం బాధాకరం కూడా చంద్రబాబు నాయుడు గారు రాయచోటిలో మీరు సభ పెట్టినప్పుడు తను రాయచోటిని జిల్లా కేంద్రంగానే ఉంచుతాను అని ఆరోజు మాటిచ్చాడు ఈరోజు మాట తప్పుతాడేమోనని భయంగా ఉన్నది రాయచోటి నియోజవర్గంలో ప్రజల అందరికీ. ప్రజెంట్ ఉన్న అధికార పార్టీ ఎమ్మెల్యే రవాణా శాఖ మంత్రిగా కొనసాగుతున్న మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు చొరవ తీసుకొని ఈ ప్రాంత బిడ్డగా ఈ నియోజకవర్గ వాసిగా తన వానిని చంద్రబాబు నాయుడు గారికి వినిపించి రాయచోటిని జిల్లా కేంద్రంగానే కొనసాగేలా పోరాడాలని కోరుకుంటున్నాము. అలాగే చూడాల్సిన బాధ్యత మంత్రి గారి పైన ఉన్నది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిపైన తనమీద ఉన్న ఎంతో నమ్మకంతో ఆయనను రాయచోటి నియోజకవర్గ వాసులు ఎమ్మెల్యేగా గెలిపించారు ఆ రుణం తీసుకోవాల్సిన అవసరం ఇప్పుడు వచ్చినది కాబట్టి తన మాటను రాయచోటి నియోజకవర్గం మాటగా చంద్రబాబు నాయుడు గారికి అలాగే అసెంబ్లీలో వినిపించి రాయచోటి నియోజకవర్గాన్ని జిల్లాలనే కొనసాగేలా చూడాలని కోరుకుంటున్నారు అని.రాయచోటి జిల్లా కేంద్రంగా చేయడానికి ఆరోజు పార్టీలకు అతీతంగా ప్రాంతాలకు అతీతంగా ఎంతోమంది నిరాహార దీక్షలు చేసి అదే విధంగా జిల్లా సాధన కమిటీ సభ్యులు పార్టీలకతీతంగా కులాలకు అతీతంగా అందరూ కష్టపడి పని చేసి రాయచోటి నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రంగా సాధించారు. కానీ ఈరోజు రాయచోటి జిల్లా కేంద్రంగా ఉంటుందో పోతుందో అని అయోమయంలో రాయచోటి ప్రజలు ఉన్నారు.. నాడు వారు ఆనాడు పడ్డ కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని మంత్రిగారు చొరవచూపి జిల్లా కేంద్రంగా రాయచోటి నియోజకవర్గాన్ని కొనసాగేలా మంత్రిగారు పోరాడాలని కోరుకుంటున్నాము. చంద్రబాబు నాయుడు గారు జగన్మోహన్ రెడ్డి గారి శ్రీకాంత్ రెడ్డి గారి పైన కోపంతో తను చేసిన జిల్లా కేంద్రాలను మార్చేసి తన పేరును తొలగించి బాబు గారి పేరు వస్తాదని కొత్త జిల్లాలు ప్రకటించి ఈ జిల్లాలు అన్ని నేనే చేశాను అని భవిష్యత్తులో చెప్పుకోవడానికి. దురుద్దేశంతోనే. ప్రజెంట్ ఉన్న రాయచోటి నియోజకవర్గ జిల్లా కేంద్రాన్ని తొలగించాలని చూస్తున్నారు కానీ ఇలా చేయడం వల్ల రాయచోటి



చుట్టుపక్కల ఉన్న 20 మండలాలకు ఇబ్బంది కరం రాయచోటి ఎంత విస్తరించిన నీటి వసతి. డీకేటి భూముల వసతి. మెండుగా ఉన్నది. కాబట్టి రాయచోటినే జిల్లా కేంద్రంగా కొనసాగించాలి అని రెడ్డి గారిని కోరుకుంటున్నాము. అన్నమయ్య జిల్లా సాధన కమిటీ ఉపాధ్యక్షులు విజయభాస్కర్. కోరారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు

**కవిటంలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయురాలు రాజమణికి పూర్వ విద్యార్థుల ఘన సత్కారం**

**కవిటం హైస్కూల్లో ప్రతిభా విద్యార్థులకు 1992-95 బ్యాచ్ పూర్వ విద్యార్థులు బహుమతులు అందజేత**

**సుమారు రూ.50 వేలు విలువ చేసే పుస్తకాలు, ఫైల్స్, జ్ఞాపకాలు పంపిణీ**

**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్), న్యూస్, పోడూరు, ఆగస్టు - 16:** విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల అభివృద్ధికి పాటుపడాలన్నది ఆ పాఠశాల పూర్వ విద్యార్థుల ముఖ్య ఉద్దేశం. పాఠాలు చెప్పిన గురువుల్ని కాదు.. తమ అనంతరం విద్యార్థులకు ప్రోత్సాహకంగా నిలవాలన్నది ఆ పూర్వ విద్యార్థుల ఆశ, ఆశయం. ఏటా ఇదే తరహాలో గురువులను ఘనంగా సత్కరించడంలోనూ.. ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సహించడంలోనూ వీరు ఎన్నుకున్న ఉద్దేశం గొప్పది. కలిసికట్టుగా వేలాది రూపాయలు ఖర్చు చేసి స్వాతంత్ర దినోత్సవ వేడుక రోజున మంచి కార్యక్రమం నిర్వహించడంతో వీరంతా అందరి మన్నల్ని పొందుతున్నారు. పోడూరు మండలం కవిటం హై స్కూల్ (1992- 95)మొదటి బ్యాచ్ పూర్వ విద్యార్థులు నాటి బయాలజీ ఉపాధ్యాయురాలు కె కవిత రాజమణిని ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందించి ఘనంగా సత్కరించారు. ప్రస్తుతం ఆమె పోడూరు మండలం పెనుమదంలో పనిచేస్తున్నారు. ప్రతి ఏటా ఆరు నుండి పదవ తరగతి వరకు ప్రతి ప్రసాదించిన విద్యార్థులకు మొదటి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో స్వతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం ప్రథమ, ద్వితీయ, తృతీయ, మరియు బెస్ట్ స్టూడెంట్ అవార్డు బెస్ట్ టీచర్ అవార్డు అప్రిరేషన్ అవార్డులను అందజేశారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు



ప్రేమ్ కుమార్, స్కూల్ టీచర్ బొక్కా శేషగిరిరావు, గ్రామ సర్పంచ్ పూర్ణిమ, గ్రామ టీడీపీ నాయకులు గుబ్బల అప్పన్న స్వామి, ఊడిగా శ్రీనివారావు, పూర్వ విద్యార్థులు సత్తి వెంకట సీతారామకృష్ణ రెడ్డి, రజాక్, చిరంజీవి, గవరయ్య,గుబ్బల శ్రీనివాస్, వీరవల్లి శ్రీనిబాబు పాల్గొన్నారు

# బాపట్లలో ప్రతిభావార్డుల ప్రదానం కృషికి లభించిన గౌరవం

**బాపట్ల ఆగస్టు 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బాపట్లలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభా అవార్డులు అందజేశారు. ఈ అవార్డులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, చీరాల ఎమ్మెల్యే కొండయ్య చేతుల మీదుగా ప్రదానం చేయబడ్డాయి.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ అధికారి గ్లోరియా, తాసిల్దార్ సలీమా, మార్టూరు తాసిల్దార్ టి. ప్రశాంతి, డిప్యూటీ తాసిల్దార్ పి. సాంబశివరావు అవార్డులు అందుకున్నారు. వీరి ప్రతిభ, క్రమశిక్షణ, ప్రజా సేవలో చూపిన విశిష్ట కృషికి గుర్తింపుగా ఈ గౌరవం లభించింది.ప్రతిభావార్డుల ప్రాముఖ్యత స్ఫూర్తి ప్రేరణ ప్రతిభకు గుర్తింపునివ్వటం ప్రతిభను ప్రోత్సహించటం, అవార్డులు కేవలం ఒక గౌరవం మాత్రమే కాదు, వ్యక్తులు చేసిన కృషికి అధికారికమైన గుర్తింపు. అవి వారి శ్రమను సమాజం ముందుంచి నిలబెడతాయి.అవార్డు పొందిన అధికారులు భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా ప్రజాసేవ చేయాలనే ఉత్సాహంతో ముందుకు సాగుతారు. ఇది ఇతరులకు కూడా స్ఫూర్తి కలిగిస్తుంది. ఇలాంటి గౌరవాలు సమాజంలో ఉత్తమతకు దారితీస్తాయి. కృషి చేసే ప్రతి ఒక్కరికీ కొత్త దిశలో ప్రయాణం చేయడానికి ప్రోత్సాహాన్ని అందిస్తాయి.అవార్డులు పొందిన వారి కృషిని సమాజం గుర్తించి గౌరవించడం ద్వారా వారి స్థానం మరింత



బలపడుతుంది.ప్రతిభ కలిగిన వ్యక్తులు తమ రంగాల్లో ముందుండి పనిచేయడం ద్వారా దేశ అభివృద్ధికి బాటలు వేసే అవకాశం కలుగుతుంది.బాపట్లలో అందజేసిన ప్రతిభా అవార్డులు కేవలం వ్యక్తులకే కాదు, ప్రజా సేవా రంగానికి లభించిన గౌరవం. ఈ అవార్డులు అందుకున్న అధికారులు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే సంకల్పంతో ముందుకు సాగుతారని అందరూ విశ్వసిస్తున్నారు.

# వర్షపు నీరు నిల్వకుండా చూడాలి

**రానున్న 2 రోజులు అప్రమత్తంగా ఉండాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**

**నగరంలో పలు ప్రాం తాలు పరిశీలన**

**కరీంనగర్ :** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇబ్బంది పడకుండా రోడ్లపై, ఖాళీ స్థలాల వద్ద వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, భారీ వర్షాల సూచన నేపథ్యంలో రానున్న రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. వరద నీరు నిలిచే అవకాశం ఉన్న జిల్లాకేంద్రంలోని కట్టరాంపూర్ పరిధిలోని గౌతమినగర్, అలుగునూర్ చౌరస్తాలను శనివారం నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఎఫ్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, సిబ్బందితో కలిసి పరిశీలించారు. గౌతమినగర్ లో డ్రైనేజీ లేక రోడ్డుపై, ఖాళీ స్థలాల్లో వరద చేరుతుంది. దీంతో భూముల యజమానులు అభ్యంతరం తెలుపగా ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది లేకుండా వరద వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.వర్షాల వేళ నిత్యం అప్రమత్తంగా ఉంటూ. నాలాలు శుభ్రం చేసి రోడ్లపై చెత్తాచెదారం లేకుండా చూడాలని పేర్కొన్నారు. మునిసిపల్, రెవిన్యూ, పోలీస్, ఆర్ అండ్ బి, విద్యుత్, పంచాయతీరాజ్ ఇరిగేషన్ శాఖ అధికారులు రానున్న రెండు రోజుల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సమన్వయంతో వర్షాల వల్ల ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వారి వెంట మున్సిపల్ డీఈ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్, డీఆర్ఎఫ్ సిబ్బంది రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.



## రావిగొప్పులో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**గుమ్మలూరు, పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**

**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్), న్యూస్ పోడూరు , ఆగస్టు 16:** కృష్ణాష్టమి పండుగ పురస్కరించుకుని పోడూరు మండలం గుమ్మలూరు శివారు రావిగొప్పు శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని కొలువైన శ్రీకృష్ణునికి కృష్ణాష్టమి వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పంపిణీ చేసిన ప్రసాదాలను భక్తులు భక్తులు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.ద

## పోడూరులో కృష్ణాష్టమి వేడుకలు

**గిరిధర గోపాలం ఆలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు**

**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్), న్యూస్ పోడూరు, ఆగస్టు -16:** పోడూరులోని గిరిధర గోపాలం ఆలయంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన కోసూరి వెంకట నరసింహారాజు, అనురాధ దంపతులు, కుమార్తెలు ఐశ్వర్య భవాణి, సాయిశుభష తోటి భక్తులతో కలిసి ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. గిరిధర గోపాలం స్వామికి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉట్టి ఉత్సవం నిర్వహించారు. పోడూరు దేవస్థానం చైర్మన్ కోసూరి వెంకటరామ సత్యసూర్య నారాయణరాజు, సీతాదేవి దంపతులు భక్తులు పాల్గొన్నారు.



## అద్దంకి వెంకటేశ్వర్లుకు పోలీస్ మెడల్ ఫర్ మెమోరియస్ సర్వీస్



**బాపట్ల ఆగస్టు 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పోలీస్ శాఖలో విశిష్ట సేవలందించిన అద్దంకి వెంకటేశ్వర్లు, పోలీస్ మెడల్ ఫర్ మెమోరియస్ సర్వీస్ అవార్డుతో సత్కరించబడ్డారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆయనకు ఈ అవార్డు అందజేశారు.చెరుకుపల్లి మండలం పులిగడ్డవారిపాలేని గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు 1983లో కానిస్టేబుల్గా పోలీస్ సేవలో చేరి క్రమంగా ఎదిగి, ఒంగోలు పీటీసీలో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హెూదాలో పదవీ విరమణ చేశారు. ఉద్యోగ జీవితంలో ఆయన 205 రివార్డులు, ఉత్తమ సేవా పతకం, సెంట్రల్ హెూం మినిస్టర్ మెడల్, ఇండియన్ పోలీస్ మెడల్ వంటి గౌరవాలు అందుకున్నారు.లాలాపేట దొంగనోట్ల కేసు, బంగారు కుంభకోణం, ఎర్రచందనం దుంగల వంటి క్లిష్టమైన కేసులను ఛేదించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. పల్నాడు ప్రాంతంలో పనిచేసినప్పుడు నక్సలైట్ల కేసుల్లో చురుకుగా వ్యవహరించి పలువురిని అరెస్ట్ చేశారు. ఉద్యోగంతో పాటు పేద విద్యార్థులకు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. పలుచోట్ల ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి పూర్తి స్థాయిలో చదివించి ఉన్నత స్థాయికి చేర్చారు. 2003లో మెట్టగౌడపాలెం ఇంజినీరింగ్ విద్యార్థిని దత్తత తీసుకుని పూర్తిగా చదివించారు. 2012లో ఐలవరం గ్రామ ఇంటర్ విద్యార్థికి సహాయం చేశారు.భట్టిప్రోలులో ఎస్ఐగా పనిచేసిన సమయంలో అప్పుల కారణంగా తండ్రిని కోల్పోయిన వెల్లటూరు బాలికను చదివించి, ప్రస్తుతం ఆమె పోలీస్ కానిస్టేబుల్గా ఉద్యోగంలో ఉన్నారు. 2018లో దాచేపల్లి బాలికను దత్తత తీసుకుని ఉన్నత విద్యను కొనసాగించడానికి సహకరించారు.ఉద్యోగంలోనూ, ఉద్యోగానికి బయటా మానవతా విలువలను చాటుకున్న అద్దంకి వెంకటేశ్వర్లు ప్రజల మనసుల్లో సేవామూర్తి పోలీస్ అధికారిగా నిలిచారు.

## కూకట్ పల్లి నాలాను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం

**హైదరాబాద్ :** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నేడు ఐడిఎల్ లేక్ వే వద్ద ఉన్న నాలాను పరిశీలించారు. గత ప్రభుత్వ హాయంలో కేటీఆర్ ఔఊఆః కింద 100 కోట్ల నిధులు కేటాయించగా సున్నం చెరువు నుండి మైసమ్మ చెరువు వరకు, కామునీ చెరువు నుండి ముళ్లకత్వ చెరువు వరకు, రంగదాముని చెరువు వరకు నాలా వాల్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించిన పనులు ప్రారంభించకుండా అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక కార్పొరేటర్లు ఇరిగేషన్, మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. హైడ్రా అధికారులు కూల్చిపోవడం తప్ప ఆపై వచ్చే సమస్యలకు పరిష్కారం చూపడం లేదని వాపోయారు.. గత ప్రభుత్వంలో కట్టిన రిటర్నింగ్ వాల్స్ వల్లనే ఇప్పుడు సేఫ్ జోన్ లో ఉన్నామని లేకపోతే ఇంకా అనర్థాలు ఎక్కువగా ఉండేవని అన్నారు. వర్షాలు వచ్చినప్పుడు హడావుడి చేసే అధికారులు కాస్త ముందుచూపుతో స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి సమస్యలు రాకుండా చూస్తే ఇలాంటి పరిస్థితి ఉండదని తెలిపారు.

## మానవాళికి శ్రీకృష్ణతత్వం మార్గదర్శకం డాక్టర్ కెవి రమణ చారి

**హైదరాబాద్ :** పరమాత్మగా కీర్తింపబడే శ్రీకృష్ణుడు మూర్తి అని శ్రీకృష్ణుడు మానవాళికి భవద్గీతను ప్రసాదించిన ప్రేమ మూర్తి అని శ్రీకృష్ణతత్వం అందరికీ మార్గదర్శకం అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి రమణ చారి అన్నారు త్రిమూర్తుల గౌరీ శంకరు కుటుంబీకులు నెలకొల్పిన చిక్కడపల్లి శ్రీకృష్ణ మందిరంలో మూడు రోజుల శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను డాక్టర్ కె.వి రమణాచారి ముఖ్యఅతిథిగా హాజరై లాంచనంగా సాంప్రదాయబద్ధంగా ప్రారంభించారు.అనంతరం పూజలు చేసి భోపాలుడికి కంకర్యాలు సమర్పించారు ఈ సందర్భంగా రమణాచారి మాట్లాడుతూ ప్రతి ఏటా త్రిమూర్తుల గౌరీ శంకరం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ధార్మిక రీతిలో సంగీత కృత్య ప్రసంగా కార్యక్రమాలతో తరిస్తూ కొనసాగిస్తూ ఉన్నారని అభినందించారు అలాగే శ్రీకృష్ణ మందిరం మరింత విశాలంగా సౌకర్యంగా ఉండేందుకు తగు సూచనలు చేసి గౌరీ దంపతులను గౌరీ శంకర్ దంపతులను ఆశీర్వదించారు ఉత్సవాలలో ముఖ్యంగా జయ వెంకటేష్ బృందం చే

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com